RNI Reg.No. TELTEL/2017/74417

# తొలి పలుకు

THOLI PALUKU, Telugu Fortnightly

సంపాదకులు : డి.కుమార స్వామి

హైదరాబాద్ 15 , జూన్, 2018 సంపుటి : 1 సంచిక 17 పేజీలు : 8 రూ : 10/-

## ఘనంగా బిసిదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు కుమారస్వామి జన్మదిన వేడుకలు



రెండు కోట్ల వెనుకబాటు బీసీ దళాల ఆశయ ప్రతిరూపంగా మరియు అక్షరాయుధాలను తొలి పలుకుగా వెదజల్లిన కాంతి దీపంగా ఆపన్నుల ,అనార్థాలు బడుగులు బలహీనుల ఆశా జ్యోతి బీసీ దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి గారి పుట్టిన రోజు వేడుకలు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో, మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా ఆధ్వర్యంలో పుట్టిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా క్యాన్సర్ హాస్పటల్ లో బడుగు బలహీన వర్గాలు పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగినది . ఆ తదుపరి వెనుకబడిన తరగతుల పిల్లలకి స్టేషనరీ పంపిణీ చేయడం మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాల అధ్యక్షులు మండల అధ్యక్షులు గ్రామస్థాయి నుంచి రావడం జరిగింది .

## రెడ్‌స్టార్ మాదాల సంస్మరణ సభ



రెడ్ స్టార్ మాదాల రంగారావు గారి సంస్మరణ సభకు హజరై నివాలులు అర్పించిన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ మాజీ శాసన పక్ష నేత గుండా మల్లేష్,టిడిపి ఎంపి మురళీ మోహన్ ,టిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ మరియు సిపిఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , సిని నటులు నారాయణ మూర్తి,బ్రహ్మానందం , అతిరథ మహరథులు వీరితో పాటు గా రెడ్ స్టార్ మాదాల రంగారావు గారికి నివాలులు ఆర్పించిన బిసి దల్ రాష్ట్ర అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి మరియు కార్యదర్శి ప్రశాంత్.

# సుందిళ్ల బ్యారేజీ పనుల్లో వేగం పెంచాలి : హరీశ్ రావు

నిన్న జోరు వర్షం లో కన్నెపల్లి పంప్ హౌస్, అన్నారం బ్యారేజీ, పంప్ హౌస్, గ్రావిటీ కెనాల్ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి హరీశ్ రావు ఇవాళ కూడా కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహిం చారు. రాత్రి వరకు అన్నారం వద్ద సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాత్రి సుందిళ్ల వద్ద బస చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గుత్తేదారులు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహిం చారు. కన్నెపల్లి పంప్ హౌస్ పనులకు సంబంధించిన గుత్తేదారులను జులై 15 కల్లా 4 పంప్ హౌస్ లు పూర్తి చేయాలని ఆదేశిం చారు. వీటికి సంబంధించిన మోటార్లు బిగింపు పనులు వేగవంతం చేయాలన్నారు. మోటార్లకు రూఫ్ షెడ్ నిర్మించాలని సూచించారు. మేడి గడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల హెడ్ రెగ్యులేటర్ల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల న్నారు. డ్రాఫ్ట్ ట్యూబ్ గేట్లు, ట్రాన్సిట్ గేట్ల పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అండర్ స్లూయిజ్ గేట్ లను ముందుగా పూర్తి చేయాలన్నారు. పనులన్నీ పూర్తయ్యే వరకు ఇంజనీర్లు ప్రాజెక్టు ప్రాంతంలోనే ఉండాలని ఆదేశించారు. పనులు నిర్వహిస్తున్న ఎజెన్సీ ఎండీలతో మంత్రి హరీష్ రావు ఫోన్లో మాట్లా డారు. కార్మికులు, యంత్ర సామాగ్రి.. సంఖ్య పెంచి పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రాజెక్టు పనుల్లోఎలాంటి అవాంతరాలు వచ్చినా తన దృష్టికి వెంటనే తేవాలన్నారు. ఈ సారి రుతుపవనాలు ముందుగా వచ్చాయని.. ఎస్సా రెస్పీ, కడెం ప్రాజెక్టులోకి ఇప్పటికే నీరు వచ్చి చేరుతుందని చెప్పారు. ఆ నీరు సుందిళ్ల బ్యారేజీ లోకి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల బ్యారేజీ పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించనట్లు చెప్పారు. 1200 కార్మికులు పని చేస్తున్నారని, మరో 600 మంది కార్మికులను పెంచి పనుల వేగం పెంచాలని సూచించారు. వర్షం పడుతున్నపుడు పనులు ఆపాల్సి వస్తున్నం దున, నష్టపోయిన పనిని సకాలంలో పూర్తి చేసేం దుకు కార్మికుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. బ్యారేజీకి సంబంధించి 74 గేట్లలో 24 గేట్లు బిగించారని, మరో యాభై గేట్లు బిగించాల్సి ఉందని చెప్పారు. ప్రతీ రెండు రోజులకు ఒక గేట్ చొప్పున బిగిస్తున్నారన్న మంత్రి హరీష్ రావు ఈ గెట్ల బిగింపు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. మేడిగడ్డ నుంచి సుందిళ్లకు నీరు తెచ్చుకునే ప్రణాళిక అయితే ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి నుంచి బ్యారేజీలోకి నీరు వచ్చే పరిస్థితులు



తలెత్తాయన్నారు. 11టీఎంసీల నీటిని నిలుపుకునేలా బ్యారేజీ పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీర్లు, గుత్తేదారులను ఆదేశించానన్నారు. ప్రస్తుతం తొమ్మిదిన్నర ల క్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులకు గాను లక్షా యాభై క్యూబిక్ మీటర్ల పని పూర్తి చేయాల్సి ఉందన్నారు. రికార్డు సమయంలో నాణ్యత తో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఎడమ వైపు గైడ్ బండ్ పనులు తొమ్మిదిన్నర కిలోమీటర్లు పూర్తి కావోస్తుంద న్నారు. రివిట్మెంట్ పనులకు కార్మికుల సంఖ్యను పెంచాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. కుడి వైపు గైడ్ బండ్ పనులు యాభై శాతం పూర్తయ్యాయని, మరో యాభై శాతం పనులు మిగిలి ఉన్నాయన్నారు. వర్షం వల్ల పనులకు కొంత ఆటంకం కలుగుతుందని.. ఈ సవాల్ ను అధిగమిస్తామని మంత్రి హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు.

# 2022 నాటికి ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాద్

హైదరాబాద్‌ను 2022 నాటికి ప్లాస్టిక్ రహిత నగరంగా మా ర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ??పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు కేటీఆర్ అక్కడున్న వారిచే ప్రతిజ్ఞ చేయించారు. పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్??యునైటెడ్ నేషన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ ఏరిక్ సోలీహిమ్ హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీహెచ్ఎంసీ సిబ్బందికి 20ఎలక్ట్రిక్ వాహనాల(కార్ల)ను కేటీఆర్ అందజేశారు. చెత్త తరలింపునకు స్వచ్ఛ ఆటో టిప్పర్‌లను ప్రారంభించారు. ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపుకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను కేటీఆర్‌తో పాటు ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు తిలకించారు.ఈ సందర్భంగా మం త్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎరిక్ సోలీహిమ్ ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంద్ న్నారు. ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన తడిపొడి చెత్తను వేరు చేయడాన్ని వారు చూ డటం జరిగిందని తెలిపారు. ఇప్పటికే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను అద్భుతంగా నిర్వహిస్తు



న్నందుకు జీహెచ్ఎంసీని అభినందిస్తున్నానని చెప్పారు. నగరంలో ఎల్ఈడీ బల్బులను హైదరాబాద్ అంతటా వాడటం వలన విద్యుత్ విని యోగం తగ్గించామని పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పి ఉత్పత్తి చేస్తామన్నారు. సేకరించిన చెత్తను వేరు చేసి తడి చెత్తను ఎరువుగా??పొడి చెత్తను విద్యుత్ ఉత్పత్తికి ఉ పయోగిస్తున్నామని తెలిపారు. దశలవారీగా ఆర్టీసీలో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతా మని మంత్రి చెప్పారు.యునైటెడ్ నేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏరిక్ సోలీహిమ్ తెలుగులో స్వచ్ఛ నమస్కారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని సంద ర్శించాను.. చాలా అందంగా ఉందని కొని యాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రీన్ సిటీ కోసం పని చేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపు నిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జంతువులకు ప్రాణాంతకంగా మారుతుందన్న ఏరిక్ సోలీ హిమ్.. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషే ధించాలని సూచించారు.

# అవినీతి పోలీసులకు డీజీపీ భరతం



తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పోలీసుల భరతం పట్టే పని మొదలైంది. నేర నిరోధానికి, నేరస్థుల కట్టడికి ఉద్దేశించి ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక బృందాల్లో ఎక్కువ మంది నెలమామూళ్లతో కాలక్షేపం చేస్తు న్నట్లు పోలీసు కమిటీ తమ విచారణలో తేల్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక బృం దాల్లో పని చేస్తున్న 391 మందికి తిరిగి వారి పేరెంట్ విభాగానికి పంపాలని రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని ఎస్పీలకు, కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఎం.మహేందర్ రెడ్డి డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రత్యేక బృందాల అవినీతి అక్రమాలపై విచార ణకు ఆదేశించారు. ఈ ప్రత్యేక బృందా లపై వస్తున్నఆరోపణలు ఎంతవరకు వాస్తవమో తెలుసుకోడానికి కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థి తులను నివేదించాల్సిందిగా ఆదేశిం చారు. కమిటీ లోతైన విచారణ కొనసా గించగా విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. వీరంతా తమకు అప్పగిం చిన విధులు పక్కన పెట్టి దీపం ఉం డగానే ఇంటిని చక్కబెట్టుకునే పనిని కొనసాగిస్తున్నట్లు తేలింది.నేరాల నిరో ధానికి పని చేయాల్సిన ఎస్పీ, డీ ఎస్పీ, ఏసీపీ, డీసీపీ, కమిషనర్‌లకు అనుబం ధంగా పని చేస్తున్న ప్రత్యేక బృందాలు ఆ దిశలో పని చేయడం లేదని నివేది కలో వెల్లడైనట్లు తెలుస్తోం ది. సివిల్ డ్రెస్‌లో విధులు నిర్వహిస్తూ... నేరస్థుల ను అరెస్ట్ చేయడం, శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటి కప్పుడు అధికారులకు చేరవే యడం లాంటి విధులు నిర్వహిస్తుం టారు. కాని ప్రత్యేక బృందాల్లో ఎక్కువ భాగం నెలనెలా మామూళ్లు ఏర్పాటు చేసుకుని నిర్దేశించిన విధులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు తేలింది. దీంతో ఆలాంటి వారి జాబితా తెప్పించుకున్న డీజీపీ మహేందర్ రెడ్డి... తక్షణమే ప్రత్యేక బృందాలను రద్దుచేసి వారం దరినీ పూర్వ విభాగాలకి పంపాలని ఆయా కమిషనర్లకు, ఎస్పీలకు ఆదేశా లు జారీ చేసినట్లు తెలుస్తోంది.వీరంతా తమకు అప్పగిం చిన విధులు పక్కన పెట్టి దీపం ఉం డగానే ఇంటిని చక్కబెట్టుకునే పనిని కొనసాగిస్తున్నట్లు తేలింది.నేరాల నిరో ధానికి పని చేయాల్సిన ఎస్పీ, డీ ఎస్పీ, ఏసీపీ, డీసీపీ, కమిషనర్‌లకు అనుబం ధంగా పని చేస్తున్న ప్రత్యేక బృందాలు ఆ దిశలో పని చేయడం లేదని నివేది కలో వెల్లడైనట్లు తెలుస్తోం ది డీజీపీకి అందిన జాబితాలో రాష్ట్ర వ్యాప్తంగా 391 మంది ఉన్నట్లు పేర్లు, వారి హోదాతో కూడిన వివరాలు బయటకు రావడంతో పోలీసు శాఖలో ఇది చర్చనీ యాంశమైంది. వీరందరిపై తదుపరి ఎ లాంటి చర్యలు ఉంటాయో వేచి చూడా ల్సి ఉంది.

# చింతమడక నుంచి తొలి సీఎం వరకు: తెలంగాణ సాధకుడు కేసీఆర్ ప్రస్థానం



తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది బలిదానాలు చేశారు.. ఎంతోమంది పోరాడా రు.. కానీ, ప్రత్యేక రాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి రాష్ట్రం సాధించే వరకు విశ్రమించకుండా పోరాడిన వ్యక్తి కేసీఆర్ అని చెప్పవచ్చు. ప్రజలనేకాదు, అన్ని పార్టీలను కలుపుకుని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడారు. మలి దశ తెలంగా ణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి తెలుగు ప్రజలందరికీ తెలిసిన విషయమే. తెలంగాణ సాధన కర్తగా.. తెలంగాణ గాంధీగా ఆయన పిలుచుకుం టున్నారు కూడా. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఆయన జీవన ప్రస్థానం గురించి ఒక్కసారి గమనించి నట్లయితే.. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలోని చింతమడక గ్రామంలో 17 ఫిబ్రవరి, 1954 న రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు జన్మించారు కేసీఆర్. ఉస్మానియా వర్శిటీలో ఎంఏ తెలుగు లిటరేచర్ పూర్తి చేశా రు. ఆయన భార్య శ్రీమతి శోభా. కేసీఆర్ దంపతులకు ఒక కుమారుడు కల్వకుంట్ల తారకరామారావు, కుమార్తె కల్వకుంట్ల కవిత. విద్యార్థి దశలో ఉన్నప్పుడే రాజకీయ అనుభవం సంపాదించిన చంద్ర శేఖరరావు.. ప్రారంభంలో తెలుగుదేశం పార్టీలో చేరి 1985లో రాష్ట్ర శాస నసభకు ఎన్నికయ్యారు. 1987–88 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. 1999–2001 ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర శాసనసభ డిప్యూటి స్పీకర్గా పనిచేశారు.

ఆ తర్వాత తెలుగుదేశం పార్టీకి, డిప్యూటి స్పీకర్ పదవికి రాజీనామా సమర్పించి 2001 ఏప్రల్ 27న నూతనంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నినా దంతో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పా టుచేశారు. 2004 ఎన్నికల్లో తన సొంత పార్టీ టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి కరీంనగర్ లోకసభ నియోజకవర్గం నుండి గెలుపొందారు. 14వ లోక్ సభలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ కూటమికి మద్దతు ప్రకటించి 5 లోకసభ సభ్యులన్న టీఆర్ఎస్ తరపున కేసీఆర్ మంత్రి పదవి పొం దారు. 2004 నుండి 2006 వరకు కేంద్రంలో కార్మికశాఖ మంత్రి పదవిని నిర్వహించిన అనంత రం మారిన రాజకీయ పరిమాణాల నేపథ్యంలో మంత్రిపదవులకు రాజీనామా చేయడమే కాకుండా యూపీఏ కూటమికి మద్దతు కూడా ఉపసంహరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా లోక్సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన కేసీఆర్.. అనంతరం జరిగిన ఉ పఎన్నికలలో కరీంనగర్ స్థానం నుండి మళ్లీ పోటీచేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన టి జీవన్ రెడ్డిపై రెండు లక్షలకుపైగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర డిమాండ్తో 2008లో మళ్లీ రాష్ట్రమంతటా టీఆర్ఎస్ సభ్యుల రాజీనామాతో జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి లక్షా 50 వేల పైగా మెజారిటీతో భారీ విజయాన్ని నమోదు చేశారు. ఆ తర్వాత 2009లో జరిగిన 15వ లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్నగర్ లోకసభ స్థానం నుంచి పోటీ చేసి మళ్లీ విజయం సాధించారు. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రెండో సారి పదవీ బాధ్యతలు స్వీకరించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకస్మిక మతి చెందడం.. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలు వంటి పరిణమానాలను తనకు అనుకూలంగా మార్చుకొని తెలంగాణ ఉద్యమాన్ని ఉ ధృతం చేశారు కేసీఆర్. తెలంగాణ రాష్ట్రం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచారు. 2009, నవంబర్ 29న నిరవధిక నిరాహార దీక్ష మొదలు పెట్టారు. దీనిని దీక్షా దివస్గా పేర్కొన్నారు. ఈ క్రమంలో తెలంగాణ పోరాటం ఉధృతం కావడంతో ఇక తెలంగాణ రాష్ట్ర ఇవ్వడం తప్పితే మరో మార్గం లేదని భావించిన కేంద్ర ప్రభుత్వం .. 2009, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, సీమాంధ్రలో ఉ మ్మడి రాష్ట్రం కోసం ఆందోళనలు మిన్నంటడంతో అప్పటి యూపీఏ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీంతో తెలంగాణలో మరోసారి తెలంగాణ ఉద్యమం తీవ్ర రూపు దాల్చింది. కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు పోరాటం తీవ్ర తరం చేశాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 2014 జూన్ 2న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా జూన్ 2న ప్రమాన స్వీకారం చేశారు. ఇప్పుడు బంగారు తెలంగాణ నినాదంతో పాలన కొనసాగిస్తున్నారు

## తొలిపలుకు
## సంపాదకీయం

### పౌరసత్వ బిల్లుపై అస్సాంలో ఆందోళనలు

దేశాన్ని ఇంతకాలం పాలించిన రాజకీయపక్షాలు వివిధ ప్రాంతాల సమస్యలను, ప్రజల మనోభావాలను ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా అనేక కుంపట్లు రగులుతున్నాయి. ఇప్పటికీ ఈ రాజకీయ పక్షాలు వాటిని ఆర్పడానికి యత్నించకపోగా, రాజకీయ లబ్ధి కోసం మరింత రగిలిస్తున్నాయి. ఇందుకు పౌరసత్వ సవరణ బిల్లు అసోంలో రగిలిస్తున్న ఆందోళన తాజా ఉదాహరణ. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ ముస్లింల ఓట్ల కోసం బెంగాలీల అక్రమ వలసను ప్రోత్సహించిందనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు బీజేపీ బెంగాలీ హిందువుల ఓట్ల కోసం పౌరసత్వ బిల్లు ప్రవేశపెట్టిందనే ఆగ్రహం అసోం ప్రజల్లో నెలకొన్నది. తాజా భూమి పుత్రుల ఆందోళన మూలంగా అసోంలో, మేఘాలయలో ఉన్న బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాలు ఇరుకునపడ్డాయి. అసోంలోని అధికారపక్షంలో విభేదాలు మొదలయ్యాయి. మిత్రపక్షాలు ఆందోళనకారులతో జత కట్టాయి. రాష్ట్రంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ ఢిల్లీ వెళ్ళి కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించారు. ఈ బిల్లు పట్ల ఆందోళన చెందవద్దని, అసోం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతనే ఒక నిర్ణయానికి వస్తామని హోం మంత్రి హామీ ఇచ్చిన ట్టు ముఖ్యమంత్రి సోనోవాల్ వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పౌరసత్వ (సవరణ) బిల్లు 2016 పట్ల అసోంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఈ బిల్లు విషయమై మేఘాలయ లోనూ తీవ్ర వ్యతిరేకత ఉన్నది. బిల్లుపై ఏర్పాటైన సంయు క్త పార్లమెంటరీ కమిటీ ఇటీవల అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో అభిప్రాయ సేకరణకు వచ్చిన సందర్భంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది. హిందువులు, ముస్లింలు అని కాదు, మాకు అక్రమ వలస వచ్చిన బెంగాలీలు ఎవరైనా ఆమోదించబోమని అసోం ప్రజలు కరాఖండిగా చెబుతున్నారు. అసోంలోని రచయితలు, విద్యావేత్తలు, పాత్రికేయులు, రాజకీయ విశ్లేషకులు, విద్యార్థి నేతలు, ఇతర భిన్నరంగాల వారు ఉద్యమబాట పడుతున్నారు. ఉల్ఫా తీవ్రవాద సంస్థలోని చర్చలకు సిద్ధపడిన ఉదారవాద వర్గం కూడా పౌరసత్వ బిల్లును ఉపసంహరించుకోక పోతే, శాంతి ప్రక్రియ నుంచి వైదొలుగుతామని హెచ్చరించింది.ఆందోళనకారులు కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలతో పాటు, అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్నారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 2016 జూలై 15వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన పౌరస త్వ (సవరణ) బిల్లు–అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలనుంచి మతపరమైన అణిచివేత ను తప్పించుకోవడానికి మన దేశానికి వచ్చిన హిం దువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు పౌరసత్వం కల్పించాలని ప్రతిపాదిస్తున్నది. 2014 డిసెంబర్ 31వ తేదీ వరకు వచ్చిన వారందరికి పౌరసత్వం కల్పించాలని ఈ బిల్లు నిర్దేశిస్తున్నది. కానీ 1985లో కుదిరిన అస్సాం ఒప్పందం ప్రకారం అసోంలోకి 1971 మార్చి 24 వరకు వచ్చిన వారికి (మతం తో నిమిత్తం లేకుండా) పౌరసత్వం ఇవ్వాలని ఉన్నది. తాము ఇప్పటికే 1971 వరకు వచ్చిన వారిని స్వీకరిస్తామని అంగీకరించి నష్టపోయామ ని అస్సామీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా యి. అస్సాం ఒప్పందంలో ఇచ్చిన హామీలనే దశాబ్దాలు గడిచినా ఇంకా అమలు చేయలేదు.

# ఉద్యమ కేంద్రాలు..సమస్యలకు నిలయాలు



ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా ... కాకతీయ క్యాంపస్‌లో కురిసిన ఓ.. వర్షమా ....అంటూ ఉవ్వె త్తున ఎగిసిపడిన ఉద్యమ కేంద్రాలైన వర్సిటీలు మౌలిక వసతులు కరువై దిక్కుతోచని స్థితిలో సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్స రాలు పూర్తయిన అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి అన టంలో ఏలాంటి సందేహం లేదు. ఆది నుంచి ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మీద సవతితల్లి ప్రేమ చూపెడుతోంది. నేడు వర్సిటీల వసతి గృహాల పరిస్థితి ఈ పరిస్థితికి రావడం ముఖ్య కారణం ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వర్సిటీలకు అధికనిధులు కేటాయించకపోవడమే ప్రధాన కారణం. ప్రస్తు తం ప్రభుత్వం ఇచ్చే బడ్జెట్ విశ్వవిద్యాలయాల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందికి నెలవారీగా ఇచ్చే వార్షిక వేత నాలకు కూడా సరిపోవడంలేదు అలాంటప్పుడు వర్సిటీల అభివృద్ధి ఇలా సాధ్యమవుతుందో ఒకసారి ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి ఫునరాలోచన చేసుకోవాలి.జ్ఞాన సంపదను అందిస్తూ నేటి సమాజానికి నూతన ఆవిష్కరణలు, విద్య ప్రమాణాలు పెంపొందించడానికి కేంద్రా లుగా ఉన్న విశ్వవిద్యాలయాలు మన ఉన్నత విద్యాశాఖ పరిధిలో 11 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి

వీటి పరిధిలో ప్రతి సంవత్సరం వేలసంఖ్యలో పోటీపడి క్యాంపస్ సీటు సాధించిన విద్యార్థులు పట్టలేనంత సంతోషంతో, కోటి ఆశలతో నూతనంగా అడుగెడుతున్న విద్యార్థులకు విశ్వవిద్యాలయాల వసతి గృహాల కొరత వెక్కిరిస్తున్నది మన రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచి ఎంతోమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్ది ప్రపంచ స్థాయిలో గుర్తింపుపొంది 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్నా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 22 వసతిగృహాలు ఉండగా సుమారు 7000 మంది విద్యార్థులు ఉంటున్నారు వీరికి సరి పడా వసతి లేక ఇద్దరు ఉండాల్సిన గదిలో నలుగురు, నలు గురు ఉండాల్సిన గదిలో 8 మంది ఉంటున్నారు. ఉస్మానియా తరువాత కాకతీయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక స్థానం ఉంది. ఉత్తర తెలంగాణకే మణికెరటం కాకతీయ కళావైభవం, విద్యా రణ్యుని వారసత్వ ప్రతిరూపమైన ఈ విశ్వవిద్యాలయంలో ప్రతి సంవత్సరం కోర్సులు రెట్టింపు అవడంతో 21 కోర్సులు కాస్త ఇప్పుడు 47కి చేరుకోవడం వల్ల సుమారు 3500 మంది విద్యార్థులకు పైగా వసతి అవసరం ఉండవలసిన పరిస్థితి ఉ న్నది ఈ వర్సిటీలో మొత్తం 11 వసతి గృహాలుండగా వసతి మాత్రం కేవలం 1950 మంది విద్యార్థులకు మాత్రమే అందు బాటులో ఉంది. ఈ రెండు వర్సిటీల పరిస్థితి ఇలా ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన జిల్లాకు ఒక వర్శిటీ శాతవాహన, మహాత్మగాంధీ, తెలంగాణ, పాలమూరు లాంటి విశ్వవిద్యాల యాలు స్థాపించి దశాబ్దకాలం గడిచిన ప్రారంభించిన భవనాలు తప్పితే నూతనంగా నిర్మించిన పాపాన ఏ ప్రభుత్వం పోలేదు. శాతవాహన వర్సిటీలో 14 కోర్సులు ఉండగా ప్రతి యేటా 655 మంది నూతన విద్యార్థులు, ద్వితీయ సంవత్సర విద్యార్థులను కలిపి మొత్తం 1310 విద్యర్థులుంటే వసతి సరిపోక కిక్కిరిసిన గదుల్లో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్సిటీలో ఇప్పటికీ ప్రైవేట్ వారే మెస్ నిర్వహణ చేయడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదు. మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఇదే విధంగా దాపురించి వుంది. పాలమూరు, మహాత్మగాంధీ, తెలంగాణ వర్సిటీల వస తి గృహాలు పేరుకే నాలుగు గోడల భవనాలు... అందులో మెరుగైన వసతులులేక పారిశుధ్యలోపంతో పశువుల కొట్టాల వలె ఉన్నాయి అని అనక తప్పదు. రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలు ఉస్మానియా, కాకతీయ వర్సిటీలు. ఉస్మాని యా వర్శిటీ ముందు ఉన్న 'ఆర్ట్స్ కళాశాల చిహ్నాం', కాకతీయ వర్శిటీ ముందు ఉన్న 'కాకతీయ కళాతోరణం చిహ్నాం'– ఇవి రెండు చూడగానే ఒళ్ళు పులకరించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయాల్లో తెగించి కొట్లాడిన రోజులు గుర్తొచ్చి ఉద్యమ స్ఫూర్తి, విద్యార్థుల బలిదానాలు, మనకు గుర్తొచ్చే సం ఘటనలతో పూనకంలో ఉగిపోతాము. కానీ ప్రస్తుతం కాస్త వ ర్శిటీ లోనికి వెళ్లి విద్యార్థులు ఉండే వసతి గృహాలు, వారికీ క రువైన మౌలిక వసతులను చూస్తే ప్రాణం తరుక్కుపోతుంది. ఆధునిక కాలంలో ఉన్న ఇప్పటికీ ఉస్మానియా వర్సిటీలో సి , ఈ వసతి గృహాలు, లా విద్యార్థులకు, విద్య విభాగ విద్యార్థులకు రేకుల షెడ్‌లలో హాస్టల్స్ వసతి ఉన్నది. కాకతీయ వర్సిటీలో కూడా గణపతిదేవ హాస్టల్స్ పేరు మీద మూడు వస తి గృహాలు ఉన్నాయి. ఇక మహిళల పరిస్థితి అయితే మహా దారుణం ఒకే రూమ్‌లో 10–15 మందిని కుక్కి పెడుతున్నారు. నేరం చేసి కర్మాగారానికి వెళ్లిన ఖైదీలకు అయినా బ్యారక్‌లలో సరిపడా వసతి కల్పిస్తున్నారు, కానీ ఇక్కడి విద్యార్థులకు ఈ నరకయాతన తప్పట్లేదు. ఈ రేకుల షెడ్డు గదులలో పరిమా ణానికి మించి విద్యార్థులకు కేటాయించడంతో గదుల్లో చదువు కునే వాతావరణం లేకుండా పోతున్నది ఒక్కో విద్యార్థికి ఒక కుర్చీ, చదువుకునేందుకు బల్ల లాంటివి ఉండాలి కానీ ఒక్క రూములో కూడా కనిపించవు. గదులలో మంచాలు వేస్తే నడవ డానికి కూడా స్థలం లేకుండా గదులు కిక్కిరిసిపోతున్నాయి గదులలో చదువుకునే వాతావరం లేక బయటికి వెళ్లి చెట్ల కింద, లైబ్రరీ దగ్గర కూర్చొని రోజంతా చదువుకొని కేవలం రాత్రి మాత్రమే పడుకోవడానికి ఈ గదులను వాడే విద్యార్థు లు సంఖ్య అధికం, మరో వైపు శౌచాలయాల సమస్య ఉద యం లేవగానే వరుస లైన్ కట్టే పరిస్థితి దేశమంతా స్వచ్ఛ భారత్ నడుస్తున్న క్యాంపస్ విద్యార్థులు బహిర్భుమికి వెళ్లా ల్సిన పరిస్థితి దీనికి ముఖ్య కారణం సరిపడా బాత్ రూమ్‌లు లేక ఇబ్బంది. ఎటు చూసినా చెత్తాచెదారంతో కంపుకొట్టే పరి స్థితి ఇలాంటి సమస్యలు సాంఘిక సంక్షేమ, స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్‌లలో అధికం కానీ ఇప్పుడు విశ్వవిద్యాలయ వసతి గృహాలు పోటీపడి మొదటిస్థానంలో ఉంది అని చెప్పుకోవడం చెప్పుకోవడం బాధాకరం. వర్సిటీలలో మరో వైపు నాన్ బోర్డర్‌ల సమస్య. ఉన్నవారికే వసతులు లేని క్రమంలో పీజీ, పీహెచ్డీలు పూర్తి చేసి ఉండే వారి సంఖ్య అధికం. నూతనంగా ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు క్యాంపస్ సీటు సంపాదించడం కన్నా వసతిగృహంలో గది దొరకడం గగనమవుతుంది విద్యార్థుల సంక్షేమం మరిచి విద్యార్థులు ఉన్నతవిద్య అభ్యసించి మేధా వులుగా మార్చే వర్శిటీ కేంద్రాలకు మౌలిక వసతుల కల్పనలో ఎందుకు నిర్లక్ష్యం తగినది కాదు. ఈ సమస్యలు ఇలానే కొనసాగితే వర్సిటీల్లో చదువుకునే వారి సంఖ్య తగ్గే ప్రమాదం పొంచివుంది. నూతన భవనాలు, విశాలమైన తరగతి గదు లు, వసతి గృహాల్లో, మెరుగైన వసతులు సమకూర్చినపుడే విద్యార్థికి చదువుకునే ఆలోచన వస్తుంది విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం ప్రత్యకంగా కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ, ఉన్నత విద్య విభాగం ఏర్పాటు చేసిన 'రూసా' రాష్ట్రీయ ఉచ్చాటర్ శిక్ష అభియాన్ పథకం నుంచి ఈ మధ్య కాలంలో ఉస్మానియా వర్సిటీకి 100 కోట్లు, కాకతీయ వర్సిటీకి 50 కోట్ల రూపాయలను మౌలిక వసతులకు, నూతన భవనాలకు కేటాయిచడం అభినందనీయం కానీ రాష్ట్రంలో ఉన్న మిగతా వర్సిటీలకు ప్రతి వర్సిటీకి 100 కోట్ల కేటాయింపు చేసి అభివృద్ధికి నాంది పలకాలి. దీనితో పాటు రాష్ట్ర విద్యాశాఖ కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించి వర్సిటీల అభివృద్ధికి పూర్తి బాధ్యత ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి చొరవ తీసుకొని ఈ వేసవి సెలవుల్లో అన్ని వర్సిటీలకు మౌలిక, మెరుగైన వసతులకుగాను మరమ్మతులు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా ర్థులు పెరిగిన సంఖ్య అనుగుణంగా నూతన భవనాలు నిర్మిం చడంలో ప్రభుత్వాలు నిమగ్నం కావాలి.

## హెచ్1బీ - హెచ్4 వీసాల్లో మార్పులు లేవు

అమెరికాలోని మనోళ్లకు వారి గురించి ఆలోచిస్తూ మనదేశంలో నివసిస్తున్న వారికి పెద్ద ఉపశమనం దక్కింది. కొద్దికాలంగా టెన్షన్ పెట్టిస్తున్న రెండు కీలక అంశాలకు తెరపడింది. కీలకమైన హెచ్1బీ హెచ్4 వీసాల విషయంలో అమెరికా తీపికబురు వినిపించింది. ఈ రెండు కేటగిరీల విషయంలో నిబంధనలను మార్చేది లేనట్లు అమెరికాకు చెందిన సీనియర్ అధికారి ప్రకటించారు.

భారత్ అమెరికాల మధ్య ఉన్నత విద్యకు సంబంధించి ఢిల్లీలో ఈరోజు అమెరికా మిషన్ 'స్టూడెంట్ వీసా డే' కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా అమెరికా డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ మేరీ కే ఎల్ కార్ల్సన్ ఈ కీలక అంశాన్ని వెల్లడించారు. అమెరికా హెచ్1బీ వీసాలను పొందడానికి నిబంధనలు కఠినతరం చేయడంతో పాటు వాటి విషయంలో నూతన ప్రతిపాదనలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొద్ది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో చాలామంది అమెరికాలో ఉద్యోగాలు చేయడానికి వెళ్లాలనుకునే వారికి నిరాశే ఎదురైంది. మరోవైపు హెచ్?1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు (భర్త లేదా భార్య) హెచ్?4 వీసాలను మంజూరు విషయంలోనూ ట్రంప్ కత్తికట్టారనే వార్తలు వచ్చాయి. హెచ్?4 వీసా కలిగిన వారు కూడా అమెరికాలో ఉద్యోగాలు చేసుకునేందుకు 2015లో నాటి అధ్యక్షుడు బరాక్ ఒబామా అనుమతులిచ్చారు. ప్రస్తుతం దాదాపు 70 వేల మందికి పైగా భారతీయులు హెచ్?4 వీసాలపై అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు.

# మళ్లీ యాక్టివ్ కానున్న రాములమ్మ



'ఒసేయ్ రాములమ్మ' పేరు చెబితే అక్షర జ్ఞానం అంతంత మాత్రంగా ఉన్న మారుమూల గ్రామాలకు చెందిన సాధారణ వ్యక్తులు ఎవరైనా క్షణంలో గుర్తుపట్టి సినీ నటి విజయశాంతి అని చెప్పగలరు. గడప గడపకు, గుండె గుండెకు తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న విజయశాంతి రాజకీయంగానూ అంతే పేరు సంపాదించుకున్నారు. గల్లీ నుండి దిల్లీ వరకు తనకంటూ ఓ పేరు సంపాదించుకున్న ఆమె గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా జన జీవనంలోకి రాకుండా దూరంగా ఉండిపోవడంతో ఆమె రాజకీయ భవిషత్తు ఏమిటా? అన్న ప్రశ్నలు అన్ని వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. మలి దశ తెలంగాణ ఉద్యమం ప్రారంభానికి ముందు ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఆయా ఎన్నికల్లో సెలబ్రెటీగా ప్రాచారం నిర్వహించారు. మలి దశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమయ్యాక తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు తనకు తానుగా తల్లి తెలంగాణ పార్టీని స్థాపించి ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో తెలంగాణ ఉద్యమ పార్టీలను కూడగట్టిన నేపథ్యంలో గులాబి దళపతి కేసీఆర్ విజయశాంతిని కూడా తనవైపు తిప్పుకున్నారు. కేసీఆర్ షరతులను ఏకీభవించిన విజయశాంతి తల్లి తెలంగాణ పార్టీని టీఆర్ఎస్ పార్టీలో విలీనం చేసారు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో విజయశాంతి టీఆర్ఎస్ అభ్యర్థిగా మెదక్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి ఘన విజయం సాధించారు. టీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌తో విభేదాలు ఏర్పడటంతో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెనువెంటనే సార్వత్రిక ఎన్నికల నగారా మ్రోగడంతో ఎంపీ స్థానాన్ని వదులుకుని మెదక్ అసెంబ్లీ స్థానంపై దృష్టి సారించారు.

కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ సంపాదించుకున్న విజయశాంతి తాజా సిట్టింగ్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డికి గట్టి పోటీని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలే తన ఓటమికి కారణమన్న అక్కసుతో విజయశాంతి ఉన్నారు. కాగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ నుండి మళ్లీ బరిలోకి దిగుతారా? లేదా? అన్న చర్చ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను వెంటాడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకన్నా అధికార టీఆర్ఎస్‌లోనే ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిపై పార్టీ శ్రేణులతో పాటు ద్వితీయ శ్రేణి నేతలంతా అలక వహిస్తుండటంతో బరిలోకి విజయశాంతి దిగితే పరిస్థితి ఏమిటన్న విషయమై ఆలోచనలో పడినట్లు సమాచారం. కాగా, విజయశాంతి మాత్రం ఈసారి ఎన్నికల బరిలోకి దిగకుండా టీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మర ప్రచారం చేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. తనకు రాష్ట్ర ప్రచార బాధ్యతలను అప్పగించాలని ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి విన్నవించినట్లు తెలిసింది. ప్రస్తుతానికి రాష్ట్ర స్థాయిలో ఆయా కమిటీలను నియమించుకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మిన్నకుండిపోవడంతో నాయకులను, కార్యకర్తలను ఆందోళనకు గురి చేస్తోంది. మెదక్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం పోటీ చేసేందుకు ముగ్గురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి జగపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుప్రబాతరావులు ఉన్నారు. వీరిలో విజయశాంతి సుప్రబాతరావుకు పూర్తి ఆశిస్సులు అందిస్తూ అతనికే టికెట్ లభించేలా ఏఐసీసీపై వత్తిడి తీసుకువస్తారన్న చర్చ ప్రధానంగా కొనసాగుతుంది. మెదక్ కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తు మొత్తం ఓసేయ్ రాములమ్మపైనే ఆదారపడినట్లు కనిపిస్తోంది. ఎన్నికల సమయం ఆసన్నమైతే రాములమ్మ రాజకీయ భవితవ్యం ఏమిటన్నది స్పష్టం కానుంది.

# రేపటి చిరునవ్వుల కాంతి తెలంగాణ



రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయం. తెలంగాణ భావి తరాలకు ఆదర్శం. తెలంగాణ వస్తే ఏమౌతుందని ప్రశ్నించిన వారికి సమాధానం. మన దేశంలో వ్యవసాయమంటేనే వాతావరణంతో జూదంలాంటింది. మన చేతుల్లో లేనిది. ఆరుగాలం కష్టించాలన్నా డబ్బు కావాలి. పంటలు పండించాలన్నా డబ్బుకావాలి. తీరా పంట చేతికొస్తుందన్న నమ్మకం లేని పని వ్యవసాయం. నీళ్లులేకపోతే, మబ్బులెప్పుడు పడతాయా అని ఎదురుచూడాల్సిన స్థితి. తొలకరితోనే చిరునవ్వు నవ్వుకొని, అప్పులు చేసి, భూమి దున్ని, విత్తనాలు, ఎరువులు కొని, సాగు చేయడమే తెలంగాణ రైతుకు తెలిసింది. నీరు వుండదని తెలిసినా, ఆశతో సాగించేదే తెలంగాణ వ్యవసాయం. ఆ కాలం పోయింది. నీరు లేదన్న బాధ లేదు. విత్తనాల కొరత లేదు. ఎరువుల కోసం పడిగాపులు పడాల్సిన పని లేదు. క్యూలైన్లలో ఎండలో నిలబడాల్సిన పనిలేదు. పోలీసుల లాఠీ చార్జిలు లేవు. దళారీ వ్యవస్థ అసలే లేదు. ఇక అప్పుకోసం రైతు ఎదురు చూడాల్సిన పని లేకుండా కూడాపోయింది. ఒక రైతు పాలకుడైతే, ఎవుసం బాధ తెలిస్తే, ఆ సహృదయుడు రైతు పక్షానే ఆలోచిస్తే అది తెలంగాణ ప్రభుత్వమౌతుంది. ముఖ్యమంత్రి కేసిఆర్ అవుతాడు. రైతు మురిసే కాలం వచ్చేసింది. వేలకు వేలు ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సిన పని లేదు. తెలంగాణ ప్రభుత్వమే ఏటా ఎనమిది వేలు ఎకరాకు పెట్టుబడి అందిస్తోంది. విత్తనాలు, ఎరువులు, భూమి దున్నకానికి పనికొచ్చేలా ఆదుకుంటోంది. కరంటు ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియిని కాలంనుంచి రెప్పపాటు కరంటు పోని రోజులు తెచ్చింది కేసిఆర్. చీకటి రోజులు చూసిన తెలంగాణ ప్రజలకు పగటి పూట వెలుగులు నింపే కాలం వస్తుందని ఎవరూ ఊహించలేదు. అందుకే తెలంగాణ కావాలన్నది. నిన్నటి రోజుల్లో కరంటు లేక ఎండే పంటలు, చేతికొచ్చే సమయానికి సకాలంలో నాణ్యమైన విద్యుత్ అందక, నీరందక పంటలు ఎండిపోవడమే చూసిన కళ్లతో, 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్ వచ్చింది. ఆరుగంటల పాటు నిరంతర విద్యుత్ కావాలంటే కూడా ఇవ్వని రోజులనుంచి, నిరంతరం కరంటు రైతుకు అందుబాటులోకి వచ్చింది. ఎండిన బావులు, అడుగంటిన భూగర్భజాలలు, గంటపాటు నిరంతరంగా నీరందంచలేని బోర్లు, పంటలు ఎండిపోతుంటే, చూసి తట్టుకోలేక ఎన్ని బోర్లు వేసినా చుక్క కానరాక, రైతు కంట కన్నీరు మిగిలిన రోజులనుంచి, తెలంగాణ పల్లెల్లో నీటి కాలువలు. ఇదీ నేటి తెలంగాణ. వానలు కరిస్తేగాని చెరుల్లోకి చుక్క చేరని కాలంనుంచి, ఏడాది పొడవునా, చెరువుల్లో నీరు చూస్తున్న కాలం. ఇదంతా ముఖ్యమంత్రి కేసిఆర్ సంకల్పం. ఆయన చలించిన వైనం. రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు ఆయన తీసుకున్న నిర్ణయం. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ సాగిన తెలంగాణ ఉద్యమంలో మొదటి ప్రాధాన్యతలో వున్న నీటికోసం ఆయన పడిన తాపత్రయం రైతుల కళ్లలో ఆనందాన్ని నింపుతోంది. తెలంగాణ పల్లెల్లో వెలుగులు నింపుతోంది. రైతు బంధు పథకం వచ్చాక, రైతుకు రొక్కం చేతికొచ్చాక, వ్యవసాయం మీద భరోసా పెరిగింది. ఆనందం తాండవమాడుతోంది. పల్లెలు తొలకరి కోసం ఎదరు చూస్తున్నాయి. బంగారుతెలంగాణకు బాటలు పడుతున్నాయి. ఏద్దు ఏడ్చిన ఎవుసం, రైతు నవ్వని రాజ్యం బాగుపడదని సామెత. కాని తెలంగాణలో రైతు నవ్విన రాజ్యం వచ్చింది. ఎవుసం చేయలేక, ఊరు విడిచి వెళ్లలేక, కడుపు కట్టుకొని బతకలేక నరకయాతన పడి, వలసలు వెళ్లి బతికిన తెలంగాణ రైతన్నల రాకతో పల్లెలు మురుస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్ర పాలనలో చిన్న నీటి పారుదల పేరుతో రూపాయి బడ్జెట్ లేని శాఖలు ఏర్పాటు చేసి,తెలంగాణ ఎమ్మెల్యేను మంత్రిని చేసి, ఇదే తెలంగాణకు పండగ పో అన్న చరిత్ర గతానిది. కాని నేడు తెలంగాణలో ఎటు చూసిన ప్రాజెక్టుల నిర్మాణాలు. పారుతున్న జలాలు. నిండుతున్న చెరువులు. ఏడాదంతా పారుతున్న గోదారి జాలాలు. గొలుసు కట్టు చెరువులు ఒకదాని తర్వాత ఒకటి నిండుతూ, భూగర్భజలాలు పెంచుతూ, పొలాలకు నీరుచేరుతోంది. పొలాలు ధాన్యాగారాలౌతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయి వ్యవసాయ ఉత్పత్తులు పెరిగుతున్నాయి. గిట్టుబాటు ధరలు అందుతుండడంతో రైతు మోములు నవ్వులు విరబూస్తున్నాయి. వీటన్నింటికీ తోడు రైతులు తొలకరితో మురిసినా, ఎవుసం చేసేందుకు చేతిలో చిల్లిగవ్వలేక, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసి, మోస పోకుండా, ప్రభుత్వమే వారికి పెట్టుబడిని నగదు రూపంలో అందించి ఆసరాగా నిలుస్తోంది. ఇది ప్రపంచ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం కావొచ్చు. దేశంలోఎక్కడా ఏ రాష్ట్రంలో ఇలాంటి సంక్షేమంగురించి ఆలోచన చేసి వుండకపోవచ్చు. రైతు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకొని ఓట్లు అడుక్కొని గెలిచి, రైతును నట్టెట ముంచి పాలకులను చూసిన తెలంగాణ ప్రజలు మొదటి సారిగా రైతుకు ఆర్థిక భరోసాను కూడా కల్పించిన ప్రభుత్వాన్ని కొత్తగా చూస్తున్నారు. కళ్లనిండా ఆశలను పెంచుకుంటున్నారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీల పేరుతో ఇచ్చిన అప్పును పంట చేతికి రాగానే ముక్కు పిండి వసూలు చేసుకునే ప్రైవేటు వడ్డీ వ్యాపారుల మూలంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లకద్దుకొని చూసుకునే అవకాశం రైతుకు దక్కేది కాదు. పైగా సరైన గిట్టుబాటు ధర రాక, పాత అప్పు తీరక, మళ్లీ కొత్త అప్పుచేసి, మళ్లీ ఎవుసం చేస్తేగాని తెల్లారని రోజులు అవి. ఎవరికైనా ఆశ వుంటుంది. ఒకరైతుల ఒక పంట పండించి, ఎంతో కొంత లాభాలు ఆర్జించిందని తెలిసినా,కనీసం అప్పులు తీర్చుకున్నాడని తెలిసినా, అదే పంటను తాను వేసి, అప్పులు తీర్చుకుందామని ఆశపడిన రైతు ఆశలు అడియాసలై, ధరలు పడిపోయి, పంటలు ఎండిపోయి బతుకు మీద విరక్తికలిగి తనువు చాలించిన రైతులు ఎంతో మంది వున్నారు. ఇకపై అలాంటి పరిస్థితి ఎప్పుడూ తలెత్తొద్దని ఏఏ కాలాలలో , ఏఏ భూముల్లో ఎలాంటి పంటలు పండించాలో రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, వుండేందుకు పెద్దఎత్తున వ్యవసాయ విస్తరణాధికారులను నియమించి, గత ఏడాది తెలంగాణలో కందులు, మిర్చి సాగు ప్రోత్సహించడంతో రికార్డు స్థాయి ఉత్పత్తులు వచ్చాయి. రైతుల ఇంట సిరులు నిండాయి. రైతు శ్రేయో రాజ్య భావనకు అర్థం ఇదే. రైతు రాజ్యానికి నిదర్శనమిదే. రైతే రాజు అన్న పదానికి అర్థం ఇదే. రైతే దేశానికి వెన్నెముక అంటే ఇదే. బంగారు తెలంగాణ అంటే ఇదే. దేశానికి ఆదర్శవంతమైన పాలన అంటే కేసిఆర్‌దే. రైతు మెచ్చిన రాజ్యం నిర్మాణమయ్యిందే తెలంగాణ. . రైతు ఇంట సిరుల పంట తెలంగాణ. బంగారుతెలంగాణ.

# జిల్లాపై టీఆర్ఎస్ ఫోకస్

జగిత్యాల జిల్లాపై ఎంపీ కవిత ఎలాంటి ఫోకస్ పెట్టారు? నాలుగేళ్ల తర్వాత జిల్లాలో ఎలాంటి సందడి కనిపిస్తోంది? ఏ రెండు నియోజకవర్గాలను కవిత టార్గెట్‌గా పెట్టుకున్నారు? జగిత్యాల జిల్లా మొత్తం గులాబీజెండా ఎగుర వేయడమే తన లక్ష్యంగా పెట్టుకుంది అధికార టీఆర్ఎస్. అందుకే ఎన్నికలకు ఏడాది ముందే చేరికల సందడికి తెరతీసింది. తద్వారా పార్టీలో జోష్ పెంచుతోంది. ముఖ్యంగా వివిధ సామాజికవర్గాల వారిని మచ్చిక చేసుకుంటోంది. నిజామాబాద్ ఎంపీ కవిత జిల్లా పార్టీ బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసుకున్నారు. సర్పంచ్ మొదలు వార్డ్ మెంబర్ వరకూ ఎవరు టీఆర్ఎస్ విధానాలు నచ్చి ఆ పార్టీలోకి వచ్చినా స్వాగతిస్తున్నారు. మరికొందరిని పార్టీ పెద్దలే ఆకర్షించి గులాబీ కండువాలు కప్పిస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ స్థానాలున్నాయి. కోరుట్లలో విద్యాసాగర్‌రావు తనదైన రీతిలో పట్టు కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించారు. నాలుగేళ్ల పాలనాకాలంలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాలు పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. తద్వారా తన పలుకుబడి పెంచుకున్నారు. ఇక జగిత్యాల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరలేదు. అందుకే ఈసారి ఎలాగైనా ఇక్కడ విజయం సాధించి తీరాలని టీఆర్ఎస్ పట్టుదలతో ఉంది. ఉత్తర తెలంగాణలో కంటిలో నలుసుగా ఉన్న జగిత్యాల మీద ఈసారి అధికారపక్షం సీరియస్‌గానే దృష్టి సారించింది. గత నాలుగేళ్లలో ప్రభుత్వ కార్యక్రమాల పేరుచెప్పి ఎంపీ కవిత ప్రజల్లో విస్తృతంగా పర్యటించారు. ఇటీవలే మంత్రి కేటీఆర్‌తో జగిత్యాలకు నాలుగు వేల ఇళ్లు కేటాయింపచేశారు. మున్సిపాలిటీకి యాభై కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఇవికాక తను వెళ్లిన ఏ గ్రామానికైనా ఏదో ఒక భారీ హామీ ఇస్తున్నారు. ఇలా ప్రభుత్వ పథకాల అమలుకి తోడు పార్టీ కార్యక్రమాలపై కూడా ఎంపీ కవిత శ్రద్ధపెట్టారు. టీఆర్ఎస్ జైత్రయాత్ర జగిత్యాల నుంచే మొదలుపెడతాం అంటూ బహిరంగ సభల్లో ఆమె చెప్తున్నారు. ఈ ప్రకటన పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెంచుతోంది. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉంది. అయినప్పటికీ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ బూత్ కమిటీలను ఏర్పాటుచేశారు. ఈ ఒక్క అంశం చాలు– జగిత్యాలని పాలక పెద్దలు ఎంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారో చెప్పడానికి! ఇక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సంజయ్‌కుమార్‌ను ఏ వేదిక మీద అయినా ఎమ్మెల్యే అంటూనే సంబోధిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనే పోటీచేస్తారంటూ బల్లగుద్ది మరీ చెప్పారు. దీనికి తోడు ఆయనకు అండగా ఉండేందుకు పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తున్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. టీ– టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణకు సన్నిహితుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బోగ వెంకటేశ్వర్లుకు గులాబీ కండువా కప్పారు. మొన్నటివరకూ టీడీపీతోనే ఉంటా అన్న ఆయన సడెన్‌గా రూటు మార్చారు. తనకు పార్టీలో సరైన ప్రాధాన్యం ఇవ్వడంలేదని ఆరోపిస్తూ.. టీఆర్ఎస్‌లోకి వెళ్లారు. అయితే జగిత్యాల టీడీపీ నేతలు బోగ వెంకటేశ్వర్లుని బాగానే గౌరవించారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఆయన ఎల్.రమణ విషయంలోనే కొద్దిగా నిరాశతో ఉన్నట్లు చెప్తున్నారు. ఇలా టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ని, ఇతర కులాల వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ టీఆర్ఎస్ బలం పెంచుకుంటున్నారు. మరోవైపు కోరుట్ల నియోజకవర్గంపైనా అదేస్థాయిలో దృష్టిపెట్టారు ఎంపీ కవిత. స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కోరుట్ల టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సాంబారి ప్రభాకర్‌ను సైతం పార్టీలోకి ఆహ్వానించారు. ఎప్పటినుంచో టీడీపీలో ఉన్న ఆయన ఇటీవలే టీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఇలా జగిత్యాల, కోరుట్ల టీడీపీ ఇన్‌ఛార్జ్‌లను పార్టీలోకి చేర్చుకుని బలగం పెంచుకున్నారు టీఆర్ఎస్ నేతలు. అయితే కొత్తగా టీఆర్ఎస్‌లో చేరుతున్న వారి సంగతి ఓకే! పార్టీలో కొనసాగుతున్న పాతవారికి తగిన ప్రాధాన్యం లభించడం లేదన్న విమర్శ వినిపిస్తోంది. ఎన్నికల నాటికి వీళ్లంతా లేనిపోని రూమర్స్ సృష్టిస్తే.. ఇప్పటివరకు పడ్డ కష్టమంతా వృథా అవుతుంది. పార్టీలోకి చేరికలు ఎంత ముఖ్యమో పార్టీలో ఉన్న పాతవారిని బుజ్జగించడం కూడా అంతే ముఖ్యం అన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. లేకపోతే మొదటికే మోసం వస్తుందన్న మాట నిజం. చూడాలి మరి.. పాత–కొత్త నేతల కలయికలు టీఆర్ఎస్‌కి ఏ మేరకు బలం చేకూరుస్తాయో.



# ప్లాస్టిక్ భూతాన్ని అరికట్టాలి : కేసీఆర్

సమస్త సంపదల కంటే ఆరోగ్య సంపదే అత్యంత ప్రాధాన్య మైనదనీ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యంగా పెరిగే వాతావరణాన్ని సమకూర్చడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదనీ, అందులో భాగమే ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణాకు హరితహారం కార్యక్ర మమనీ, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రాధాన్యతను గుర్తు చేసుకున్న ముఖ్య మంత్రి, ఆ సందర్భంగా పర్యావరణ ప్రేమికులకు, పచ్చదనాన్ని ప్రోత్సహించే వారం దరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. పర్యా వరణ పరంగా తెలంగాణ ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను కూడా గుర్తు చేసుకున్నారు సీఎం.పర్యావరణ పరంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పుల ప్రభావం మనపైన కూడా ఉంటుందని, వాటి విషయంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు సీఎం కేసీఆర్. వీలైనంతగా కాలుష్య కారకాలను వాడకపో వడమ్మైన అందరూ దృష్టి పెట్టాలన్నారు. ఐక్య రాజ్యసమితి ఈ యేడు పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం, పొంచి ఉన్న ముప్పును ప్రధానంగా ప్రచారం చేస్తోందని, నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఎంతగా అవసరం ఉన్నా, దాని వల్ల తలెత్తే దుష్పరిణామాల



విష యంలో ఏమరుపాటు వద్దని సీ.ఎం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తొలి నాళ్లలోనే పచ్చదనం, పరిశుభ్రత ప్రాధాన్యతలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందనీ, అందుకే తెలంగాణకు హరితహారం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టిం దనీ, ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలందరికీ కాలుష్య రహిత వాతావరణం, స్వచ్ఛమైన నీరు, ఆహారం అందించే కర్తవ్యంతో పనిచేస్తున్నామ న్నారు. రాష్ట్రాన్ని ఆకు పచ్చగా మార్చాలన్న లక్ష్యంతోనే తెలంగాణకు హరితహారం ప్రారంభమైందని, మూడేళ్ల ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, మొక్కల పెంపకం, వాటి రక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పెంచి నప్పుడే ఫలితాలు మరింత ఆశాజనకంగా ఉంటాయనీ ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న వా టికి తోడు, రానున్న తరాలకు అవసరమ య్యే విధంగా మనం చెట్ల పెంచుతున్నామనే ఆలోచన ప్రతీ ఒక్కరిలో రావాలన్నారు.ప్రజల భాగస్వామ్యంతోనే హరితహారం విజయవంతం అవుతుందని, రానున్న జూలైలో మొదలయ్యే నాలుగో విడత హరితహారంలో అందరూ పా ల్గొనటంతో పాటు, నాటిన ప్రతీ మొక్కా బతి కేలా రక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపుని చ్చారు. పచ్చని పర్యావరణం కోసం హరితహా రంలో భాగంగా అర్బన్ ఫారెస్ట్ పార్కులు, రహదారి వనాలు (ఎవెన్యూ ప్లాంటేషన్) ఏర్పాటు చేస్తున్నామని, కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు దశల వారీగా ఎలక్ట్రికల్ వాహ నాలును ప్రవేశ పెట్టబోతున్నామని, ఇప్పటికే పౌర విద్యుత్ ( సోలార్ పవర్ )లో గణనీ యమైన ప్రగతి సాధించామని సీఎం అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అటవీ పునరుజ్జీవన చర్యలు కూడా సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం గుర్తు చేసుకున్నారు.

# పచ్చని మొక్కలతో ఆహ్లాదకర వాతావరణం

పచ్చని మొ క్కలు, చెట్లు, పూలమొక్కలు ఇంటి అం దాన్ని పెంచుతాయి. ఆహ్లాదాన్ని, ఆరో గ్యాన్ని పంచుతాయి. అందుకే నగర వారసులు తమ ఇళ్లలో మొక్కల పెం పకానికే ఆసక్తి చూపుతున్నారు. నర్సరీ లు నిర్వహించే నిపుణుల సలహాలను జాగ్రత్తలను పాటిస్తూ, అందంతోపాటు ఆహ్లాదాన్ని సొంతం చేసుకునేందుకు ఉ త్సాహపడుతున్నారు. నగరవాసుల ఆసక్తిని గమనించిన పలువురు పట్టణా ల్లోనే నర్సరీలు ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరైతే ముఖ్యప్రాంతాల రోడ్ల పక్కన నిర్వహిస్తూ మంచి ఆదాయం సంపాదించుకుంటున్నారు. ఇక్కడున్న మొక్కల పచ్చదనాన్ని చూసి ముచ్చటప డుతున్న నగరవాసులు వాటిని కొను గోలు చేయడానికి పోటీపడుతున్నారు. దీంతో నర్సరీల వద్ద అమ్మకాలు ఊపం దుకుంటున్నాయి. అందుకే వర్షాలు మొదలయ్యే లోపు ఇంటిలో పచ్చని మొక్కలు పెంచుకోవాలనుకునే వారికి నర్సరీ నిపుణులు పలు సూచనలు చేస్తు న్నారు. మొక్కలు నాటేందుకు ప్లాస్టిక్ కుండీలు కన్నా మట్టి, సిమెంట్‌తో చేసిన కుండీలు మంచిదని అంటున్నారు. ఇంటిలో పచ్చదనాన్ని ఆస్వాదించాలంటే ఇంటిలో పెంచే మొక్కను జాగ్రత్తగా చూసుకోవాలి. తేమను గమనిస్తూ రోజుకొకసారి నీటిని పోయాలి. చీడ పట్టినప్పుడు వర్మి కంపోస్ట్ ఎరువును తప్పనిసరిగా వాడాలి. అప్పుడే మొక్కలు పచ్చదనంతో కళకళలాడుతాయి. ఇక కుండీల్లో మొక్కలు నాటే ముందు ఐదు భాగాల ఎర్రమట్టి, మూడు భాగాల పసు పుల ఎరువు, లేదా వర్మి కంపోస్ట్‌లో కొద్దిగా గెమాగ్జిన్ పౌడర్, బొగ్గు, ఎండు ఆకులు, రంపపు పొట్టు, సూపర్ పాస్పే ట్ కలిపి ఈ మిశ్రమాన్ని కుండీల్లో నింపి మొక్కలు నాటాలి. కొన్ని రోజుల తరు వాత కుండీల్లో భారీగా పెరిగిన మొ క్కలను మట్టితో సహా తీసి నేలలో నా టుకోవచ్చు. మొక్కల పొదల్లో తేమను గమనించి నీరుపోస్తూ మొక్కలను రక్షిం చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచడమేకాకుండా ఇంటిల్లిపాదీ ఆరో గ్యంగా ఉండేందుకు మొక్కలు దోహద పడతాయి. గృహాల్లో పెంచుకునే మొక్క ల్లో అనేక రకాలు ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి. టేబుల్‌ఫాం, రాబిక్, ఆరెక్షాం, దస్తూరి, అంజీర, క్రిస్మస్ ట్రీ, గులాబి, లిల్లీ, అశ్వగంధ, చామంతి, ఫైకస్, నాక్సెమల్లె, తదితర మొక్కలను కుండీల్లో ఇంటి ఆవరణలో నాటుకోవచ్చని నిపుణులు చెప్తున్నారు. ఇదంతా బాగానే ఉన్నా ఎంతో ఇష్టంగా ఆసక్తితో పెంచుకున్న మొక్కలను వేరే స్థలానికి తీసుకెళ్లలేం.

# పంచాయితీ ఎన్నికలకు సర్వ సన్నద్ధం

పల్లె పోరుకు గడువు సమీపిస్తోంది.. ఏ క్షణమైనా నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యం లో.. జిల్లాలో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం సర్వ సన్నద్ధం అవుతోంది. ఇప్పటికే జిల్లాలో ఉన్న పో లింగ్ డబ్బాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి తెప్పించినవి కలుపుకొని 2433 పోలింగ్ డబ్బాలను సిద్ధం చేశారు. మరో వైపు సర్పంచి అభ్యర్థికి పింక్, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ ప త్రాలను ముద్రించడానికి జిల్లాలో నాలుగు ముద్రణాలయాను ఎంపిక చేసి సిద్ధం గా ఉంచారు.వచ్చే నెల ఎన్నికల నిర్వ హణ పూర్తి చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. ఈ విషయం లో రాష్ట్ర ముఖ్య మంత్రి సైతం పలుమార్లు గడువుల ్లోగానే పంచాయతీల ఎన్నికలను పూర్తి చేస్తామని ప్రక టించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నిర్వహణలో ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా ఉ ండడా నికి జిల్లా అధికారులు సమాయత్తం అవుతున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లను పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల జాబి తా నుంచి గ్రామీణ ఓటర్లను విడదీసి, గ్రామాల్లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రచురణ, మా ర్పులు, చేర్పుల తర్వాత జిల్లాలో మొత్తం 4,19,065 మంది ఓటర్లున్నట్లు లెక్క తేల్చారు. దీంట్లో పురుషులు 2, 11,026 మంది కాగా స్త్రీలు 2,08,025 మంది, ఇతరులు(ట్రాన్స్‌జెండర్స్) మరో 14 మంది ఉన్నారు. బీసీ ఓటర్లను సైతం గుర్తించడం దాదాపు కొలిక్కి వచ్చినట్లే.. అధికారుల లెక్కల ప్రకారం 1,30,783 మంది పురుషుల బీసీ ఓటర్లుండగా, 1,28,797 మంది స్త్రీలు, ఇతరులు ఇద్దరున్నారు. మొత్తంగా జిల్లా వ్యాప్తంగా 2,59,582 మంది బీసీ ఓటర్లు ఉన్నట్లు తేలింది. ఈ సంఖ్యను అధికారికంగా నేడు, రేపో ప్రకటించే అవకాశం ఉంది జిల్లాలో కొత్తగా ఏర్ప డిన పంచాయతీల్లోంచి కరీంనగర్ కార్పొరేషన్లో విలీన పంచాయతీలు, కొత్తగా నగర పంచాయతీలుగా మారు తున్న కొత్తపల్లి, చొప్పదండి పంచాయ తీలను తీసివే యగా 313 పంచాయ తీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. 2,966 వార్డులున్న ట్లు గుర్తించారు. వార్డుల వారీగా పో లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# టీ బీజేపీలో నూతనోత్సాహం



భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఆ పార్టీ జాతీ య నేతలు, కేంద్ర మంత్రులు వరుసగా రాష్ట్రంలో పర్యటించడంతో స్థానిక నేత లు, కార్యకర్తలు చురుకుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో మరికొంత మంది జాతీయ నాయకులు పర్యటించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 11 లేదా 12 తేదీల్లో జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రాష్ట్రానికి రానున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా భారీ సభ కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, బిహార్ మంత్రి మంగళ్‌పాండే తదితరు లు రాష్ట్ర పర్యటనకు రానున్నారు. కాగా 2019 పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని 4 పార్లమెంటు క్లస్టర్‌లుగా విభజించారు. వీటి కి సీనియర్ నేతలను ఇన్‌చార్జిలుగా నియమించారు. వారు ఆయా ప్రాంత్లా ల్లో తరచూ పర్యటనలు చేస్తుంటారు. స్వరాజ్ అభియాన్‌లో భాగంగా బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వహించింది. దళిత వాడల్లో పల్లెనిద్ర, మోదీ నాలుగేళ్ల పాలన పేరుతో ప్రజల్లోకి వెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. అం దులో భాగంగా మేధావులు, డాక్టర్లు, లాయర్లు, వివిధ రంగాల ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తోంది. ఇందులో బీజేపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చిస్తున్నారు. తద్వారా మేధావులు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలకు తెలియజేయాలనేది పార్టీ లక్ష్యం. ఇందులో భాగంగా ఇటీవల నిర్వహించి న పలు భేటీల్లో రామ్ మాధవ్, రవిశం కర్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు. రవిశంకర్ ప్రసాద్ సమావేశానికి మేధావులు, కార్య కర్తలు భారీగా తరలిరావడంతో కనీసం నిల్చోడానికి స్థలం కూడా లేకుండా పోయింది. అదేవిధంగా ప్రత్యేకంగా 400మంది బీజేపీ నేతలు విస్తృత చర్చల పేరుతో ఒక్కొక్కరు కనీసం 25 మంది వివిధ రంగాలకు చెందిన మేధావులు, విద్యావంతులను కలిసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇటీవల రాష్ట్ర కమిటీ సమావేశాలు, జాతీయ ప్రధాన కార్య దర్శులు రామ్‌మాధవ్, మురళీధర్‌రావు, కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ పర్యటనలతో కార్యకర్తల్లో సమరోత్సా హం వచ్చింది. గతానికి భిన్నంగా టీఆర్ ఎస్‌పై మాటల దాడి పెంచారు. మేధావులతో ప్రత్యేక భేటీలు నిర్వస్తూ మోదీ పాలన గొప్పదనాన్ని ప్రచారం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. బీజేపీ నేతలు ప్రభుత్వం, టీఆర్ ఎస్‌పై విమర్శలకు పదును పెడుతున్నా రు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడు తున్నారు. కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినప్పుడలా టీఆర్‌ఎస్ ప్రభుత్వ తీరు ప్రశంసించి, తెలంగాణ బీజేపీ నేతలను ఆత్మరక్షణలో పడేసేవారు. కానీ ప్రస్తు తం సీన్ రివర్సయింది. ఇటీవల రామ్ మాధవ్.. హైదరాబాద్‌నే అభివృద్ధి చేయ లేని వ్యక్తి రాష్ట్రాన్ని ఎలా ప్రగతిపథంలో నడిపిస్తారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. నాలుగేళ్లలో టీఆర్‌ఎస్ ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నిం చారు. చేర్చడంలో మరింత దూకుడు పెంచాలం టూ రాష్ట్ర నేతలకు అధినాయకత్వం సూచించినట్లు తెలుస్తోంది.

# కాగితాల్లోనే జలమండలి పనులు

## ఏటా 15 కోట్ల దోచేస్తున్న కాంట్రాక్టర్లు

జలమండలి పరిధిలోని వివిధ డివిజన్లలో క్షేత్రస్థాయి అధికా రులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) పేరిట నిధులను స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎల్‌ఓసీ పనుల పేరిట బోర్డు ప్రతిఏటా రూ.15-20 కోట్ల వరకు ఖర్చు చేస్తోంది. ప్రధానంగా పొం గిపోర్లే డ్రైనేజీలు, కలుషిత నీటి సరఫరా ఆరికట్టేందుకు పాడైన మ్యాన్‌హోళ్ల మూతలు మార్చడం వంటి నిర్వహణ పనుల కోసం ఈ నిధులను ఖర్చు చేస్తోంది. జియో ట్యాగింగ్ ద్వారా ప్రతిపాదనలు పంపితే ఒకే ప్రాంతం ఫోటో రెండు మూడు సార్లు వినియోగించుకునే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో అధికారు లు, కాంట్రాక్టర్లు కలిసి కొత్త దందాకు తెర తీశారు. ప్రధానంగా పాడైన మ్యాన్‌హోళ్ల మార్పి డిలో అవకతవకలకు పాల్పడుతుఎన్నారు. ముఖ్యం గా అవసరమున్నా , లేకున్నా మ్యాన్ హోళ్లపై మూతలను మారుస్తున్నారు. బాగున్న మూతల స్థానంలో పాడైనవి ఉన్నట్లు ఫోటోలలో చూపి పనులు చేస్తూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. అలాగే డ్రైనేజీ ఓవర్‌ఫ్లో ఆరికట్టేం దుకు చేపడుతున్న పనుల్లో అంచనా వ్యయం అమాంతం పెంచుతున్నారు. రూ. 5 నుంచి 10 వేలు ఖర్చు చేస్తూ, అంతకు రెట్టింపు అయి నట్లు రికార్డులలో చూపుతున్నారు. బోర్డు వద్ద పేర్లు నమోదు చేసుకున్న గుత్తేదారు సంస్థలే ఏళ్లుగా పనులు చేస్తుండటంతో అధికారులకు ఆ సంస్థల మధ్య మంచి అవగహన ఉంది. దీంతో పనులు ఎలా చేయాలి? అయిన ఖర్చు కంటే ఎక్కువ ఎలా చూపాలన్నది సదరు గుత్తేదా రు సంస్థలకు అధికారులు సూచనలు చే స్తున్నారు. సూచిస్తున్నారు. ఈ విధం గా క్షేత్రస్థాయి అధికా రులు, కాంట్రాక్టర్లు కలిసి బోర్డుకు చెంది న కో ట్లాది రూపాయల నిధులు కైంకర్యం చేస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికా రులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం బోర్డు పరిధిలోని ఐదు ఆపరేషన్ అండ్ మెయింటెన్స్ సర్కిళ్లలో ఐదు డివిజన్‌లు, ట్రాన్స్‌మిషన్ సర్కిల్‌లో మూడు డివిజన్లు ఉన్నాయి. వివిధ జలాశయాల నుంచి తాగునీ టిని తరలించే బాధ్యత ట్రాన్స్‌మిషన్ సర్కిల్ పరిధిలో ఉండగా, కోర్ ఏరియాలో మురుగు, తాగునీటి నిర్వహణ, శివారు సర్కిళ్లలో తాగునీటి సరఫరాను ఓ అండ్ ఎం విభాగం చూస్తోంది. మహానగ రవ్యాప్తంగా బోర్డు పరిధిలో 200 నుంచి 500 ఎంఎం డయా సామర్థంతో కూడిన 6,083 కిలోమీటర్ల ల్యాటరల్ పైపులైన్‌లు, వాటిపై 2.35 లక్షల మ్యాన్‌హోళ్లు ఉన్నాయి. అదే విధంగా 600 ఎంఎం డయా కంటే ఎక్కువ సామర్థంతో కూడిన పైపులైన్‌లు 172 కిలోమీటర్ల మేర ఉన్నాయి. చాలవరకు ప్రాంతాల్లో ఏళ్ల క్రితం వేసిన పైపులైన్లు కొనసాగుతుండటంతో వాటి ప్రవాహ సామర్థం కంటే ఎక్కువ మురుగు నీరు వెలువడుతుం డటంతో తరుచూ మురుగు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. చెత్త చెదారం పైపులైన్లలో చేరడం డ్రైనేజీలు పొంగిపోర్లుతూ మురుగు సమస్యతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా చేస్తున్న మరమ్మతు పనులను బోర్డులోని కొంతమంది అధికారులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో జరిగే పనులపై సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఏర్పాటు చేసిన పనుల్లో మాత్రం అవకతవకలు జరుగుతునే ఉన్నాయి. ఆక్రమార్జనకు అలవాటుపడిన కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిర్వహణ పనులకు వినియోగిస్తోన్న జియో ట్యాగింగ్ పరిశీలనకు చెక్ పెడుతూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారు.ప్రతి నెలా ఒక్కో డివిజన్‌కు రూ. 3లక్షల నుంచి రూ.14 లక్షల



వరకు కేటాయి స్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఎల్‌ఓసీ పనుల కోసం కేటాయించిన నిధులకు పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సాంకేతిక పరిజ్ఞానంలో నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గత రెండున్నర ఏళ్లుగా ఓ అండ్ ఎం పనులకు జియెూట్యాగింగ్ అనుసంధానించారు. ఏదైనా ప్రాంతంలో మురుగు నీటి పైపులైన్ పొంగి పోర్లితే ముందుగా ఆక్షాంశం, రేఖాంశాలతో సహ ఫోటో తీయాల్సి ఉంటుంది. అనంతరం మరమ్మతుకు ఎంత ఖర్చు అవుతుంది అన్నది అంచనా వేసి జియో ట్యాగింగ్ నెంబర్‌తో సహా ప్రతిపాదనలను పై అధికారికి పంపాల్సి ఉంటుంది. రూ.20 వేల వరకు నిర్వహణ పనులకు అనుమతి ఇచ్చే అధికారం జనరల్ మేనేజర్(జీఎం) స్థాయి అధికారికి ఉంటుంది. రూ.20 వేల కంటే ఎక్కువ అసరమైతే డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ అధికారుల నుంచి ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది.

# ఓరుగల్లులో జోరుగా బడిబాట



విద్యాసం వత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణలో బడి బాట కార్యక్రమాన్ని పక్కా గా నిర్వహించేందుకు అధికారయం త్రాంగం చర్యలు తీసుకుంది. వరంగల్ విద్యావిభాగం సైతం ఈ ప్రోగ్రాంను చిత్తశుద్ధితో నిర్వహించి.. బడి ఈడు పిల్లలు చదువుకునేలా కృషి చేస్తోంది. ఈ మేరకు జూన్ 8 వరకు బడిబాట నిర్వహించి పిల్లలను బడులకు రప్పిం చేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇదిలాఉంటే పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా పెద్దల్లోనూ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తోంది. ఈ క్రమంలో ఆవాస ప్రాంతాల్లో పాఠశా లలను అలంకరించడం, ర్యాలీలు నిర్వ హించడంతో పాటూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయనుంది. అంతేకాక స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థులతో సమావేశాలు పెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే ఈ కార్య క్రమం సాగుతోంది. ఇకమీదట మరిం త ఉధృతంగా నిర్వహించాలని అధి కారులు భావిస్తున్నారు. ఇదిలాఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళికను అన్ని పాఠశాలలకు పంపారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలుపైనా దృష్టి పెట్టారు. పాఠశాలల్లో బయోమెట్రిక్‌ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని జిల్లాలను ఎంపిక చేసిందని ఇంకా ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు రాలేదని వివరిం చారు. ఉత్తర్వులు త్వరలోనే వెలువడే అవకాశం ఉందని తెలిపారు. బయో మెట్రిక్ విధానం అమల్లోకి వస్తే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వేలి ముద్రల ఆధారంగా హాజరు నమోదవుతుందని పేర్కొన్నారు. పిల్లలు బడిబాట పడుతుండడంతో పాఠ్యపుస్తకాల కొరత రాకుండా అధికా రులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే అన్ని మండలాలకు పాఠ్యపుస్తకాలు సర ఫరా చేసినట్లు డీఈఓ తెలిపారు. మం డలాల నుంచి అన్ని పాఠశాలలకు పుస్తకాలను తీసుకెళ్లి విద్యార్థులకు అందిస్తారని చెప్పారు. ఒకవేళ విద్యార్థుల సంఖ్య పెరిగినా సమస్య లేదని అదనంగా పుస్తకాలు అందుబాటులో ఉంచాలమని వెల్లడించారు. తక్కువైతే మళ్లీ తెప్పిస్తామని స్పష్టంచేశారు. 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు సరి పడా యూనిఫాం దుస్తులు సైతం వచ్చినట్లు డీఈఓ వివరించారు. ఈసారి కొత్తగా ప్రభుత్వం 9, 10 తరగతుల వారికీ ఉచితంగా అందిస్తోందని వారికి జూన్‌లో వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని పలు పాఠశాలల్లో కొత్తగా గదులు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారు. పాతభవనాలు కూల్చి వేసిన ప్రాంతాల్లో కొత్తవి నిర్మిస్తున్నారు. జూన్ చివరికల్లా అన్ని నిర్మాణాలు పూర్తవుతాయని ఈజీఎస్ ద్వారా వంట గదులను కడుతు న్నారని చెప్పారు.

# కిడ్నీ శాశ్వత పరిష్కారం ఎప్పుడు

కిడ్నీ వ్యాధిగ్రస్తులున్న ప్రాంతంగా శ్రీకాకుళంలోని ఉద్దానం ఎప్పటి నుంచో కేరాఫ్‌గా నిలిచింది. దశాబ్దాలుగా ఈ సమస్యతో అక్కడి ప్రజానీకం పిట్టల్లా రాలిపోతున్నా పాలకులు ప్రకటనలతో కాలం వెళ్లబుచ్చారే తప్ప బాధితుల బతుకులకు భరోసా కల్పించే సమగ్రమైన కార్యాచరణనేదీ చేపట్టలేదు. డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, మంచినీటికి కొరత లేకుండా చూస్తామని, బాధితులకు పింఛను ఇస్తామనీ లెక్కకు మిక్కిలి గుప్పించిన హామీలను ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చిన పాపాన పోలేదు. ఉద్దానంపై అటు పవన్, ఇటు ఎ కొండూరులో సిపిఎం ఉద్యమిస్తున్న తరుణంలోనే ప్రభుత్వం కిడ్నీ వ్యాధులపై సమీక్షల పేరుతో పబ్బం గడపడం గమనార్హం. రాజధాని అమరావతి చెంతనే ఉన్న ఎ కొండూరు, గంపలగూడెం కిడ్నీ వ్యాధులపై ఇదే సమీక్షలో కనీస ప్రస్తావన కూడా చేయకపోవడం గిరిజనుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఏ కొండూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మంత్రి దేవినేని ఇచ్చిన హామీ కూడా నీటిమూటయింది. రాజకీయ ప్రముఖులెవ్వరైనా ఉద్దానంలో పర్యటించినప్పుడు అప్పటికప్పుడు హడావిడి చేసే ప్రభుత్వ పెద్దలు ఆ తర్వాత దానిని అటకెక్కించేయడం రివాజుగా జరుగుతోంది. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే 13 వేల మంది పైగా కిడ్నీ వ్యాధి బాధితులుంటే పింఛన్ దక్కుతున్నది 367 మందికే. ఇప్పటికైనా కారణాలు అంతుచిక్కని ఉద్దానం లాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఉద్దానానికి తోడు ఇప్పుడు కృష్ణా జిల్లా ఎ కొండూరు, గంపలగూడెం మండల్లాలోని గిరిజన తండాల్లోనూ, ప్రకాశం జిల్లా చీమకుర్తి, కనిగిరి ప్రాంతాల్లోనూ, పశ్చిమ గోదావరి జిల్లా కుక్కునూరు మండలం పెదరావిగూడెంలోనూ కిడ్నీ వ్యాధులు తీవ్రంగా ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతాల్లోనూ జనం ఎండుటాకుల్లా రాలిపోతున్నారు. పేదలు, బడుగు జీవులపై పాలకులకుండే వివక్షత కిడ్నీ వ్యాధుల సమస్య పరిష్కరించక పోవడంలోనూ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఉద్దానంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించిన సందర్భంలో గతేడాది ప్రభుత్వం అనేక హామీలు గుప్పించింది. శ్రీకాకుళంలో సరిపడిన సంఖ్యలో కిడ్నీ వ్యాధులకు కారణాలను అన్వేషించేందుకు హార్వర్డ్ విశ్వవిద్యాలయం, సెంటర్ ఫర్ సెల్యూ్యలార్ అండ్ మాలిక్యూలర్ బయాలజీ, బాబా అణు పరిశోధన సంస్థలు గతంలోనే ముందుకొచ్చినా తగిన నిధులు సమకూర్చడంలోనూ, మౌలిక సదుపాయాలు కల్పించడంలోనూ ప్రభుత్వం విఫలమైంది. ఈ సంస్థలు ప్రాథమికంగా నిర్వహించిన అధ్యయనాలు, పరిశోధనల్లో కిడ్నీ వ్యాధులకు అనేక కారణాలను గుర్తించాయి. అమ్మోనియం, సల్ఫేట్, నైట్రస్, సీసం, సిలికా వంటి మూలకాలతో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని కూడా కొన్ని అధ్యయానలు తేల్చాయి. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఐసిఎంఆర్ నిపుణులు వివిధ సందర్భాల్లో పర్యటిస్తున్నారు. రక్త నమూనాలు సేకరించి, కొన్ని నిర్ధారణలకు వస్తున్నారు. కాని తదనంతర చర్యలు వుండడం లేదు. ఈ అధ్యయనాలను ఒక కొలిక్కి తీసుకురాకుండా సర్కారు మళ్లీ అస్ట్రేలియాకు చెందిన ఓ సంస్థతో తూతూమం త్రపు పరి శోధనలతోనే సరిపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. కిడ్నీ సమస్య భారత్‌లోనే గాక శ్రీలంక, బ్రెజిల్, కొన్ని బాల్కన్ దేశాల్లో కూడా తలెత్తింది. భారత్ కన్నా అనేక విషయాల్లో వెనుకబడిన శ్రీలంక కిడ్నీ వ్యాధులపై పరిశోధన, నివారణ చర్యలపై ప్రశంసనీయమైన కృషి చేస్తున్నది. ఆ దేశ అధ్యక్షుడి ప్రత్యక్ష పర్యవేక్షణలోనే ఈ ప్రక్రియ సాగుతున్నది. బ్రెజిల్‌లోనూ వ్యాధి నిరోధానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఆయా దేశాల్లో బాధిత ప్రజానీకానికి రక్షిత మంచినీటిని ప్రభుత్వాలే అందించాయి. బ్రెజిల్‌లో చెరకు నరికే కూలీలు, రైతులకు ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని గుర్తించడంతో ఆయా పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయడమేగాక ప్రభుత్వ ఖర్చుతో పొలాల్లో టెంట్లు వేయడం లాంటి కొన్ని వెసులుబాట్లు కల్పించింది. వైద్య పరిశోధనలు, ప్రభుత్వ చర్యలు పూర్తి సమన్వయంతో సాగుతుం డగా ఇక్కడ అలాంటి కృషి లేకపోవడం మన పాలకుల చిత్తశుద్ధి లేమికి నిదర్శనం.. తగినన్ని డయాలసిస్ సెంటర్లు అందుబాటులో వుంచాల్సిన ప్రభుత్వం వాటి ఏర్పాటు విషయంలో మీనమేషాలు లెక్కిస్తోంది. వ్యాధిగ్రస్తులకు నెలనెలా రూ.2500 పింఛను అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అనేక నిబంధనలతో లబ్ధిదారులను కుదించివేసింది.



# అన్ని అనుమతులు సాధించిన తెలంగాణ జీవధార

;తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టుకు టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ప్రాజెక్టుకు ఆమోదం సీఎం కేసీఆర్ స్వప్నం ఫలించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబం ధించి ఇప్పటికే మొత్తం 9 కీలక అనుమతులు సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజా గా టెక్నికల్ అడ్వైజరీ కమిటీ అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ ప్రాజెక్టు సీడబ్లూసీ నుంచి అన్ని అనుమతులు లభించనిట్లయింది. జలవ నరుల మంత్రిత్వ శాఖ ద్వారా ఇన్వ్ స్టెమెంట్ క్లియరెన్స్ మాత్రమే మిగిలి ఉంది. ప్రాజెక్టుకు 13 జిల్లాల్లోని 18.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు,18.82 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం మేడిగడ్డ బ్యారేజి నుంచి 195 టిఎంసి ల గోదావరి నీటిని ఎత్తిపోయడానికి కేంద్ర జల సంఘం అంగీ కరించింది. యెల్లంపల్లిలో లభ్యమయ్యే 20 టిఎంసి ల నీరు ,25 టిఎంసి ల భూగర్భ జలాలు కలుపుకొని మొత్తం ప్రాజెక్టు నీటి లభ్యత 240 టిఎంసి లు , ఇందులో నుంచి 237 టిఎంసిల నీరు వినియోగించుకోవ డాని కి కేంద్ర జల సంఘం ఇప్పటికే తన అంగీ కారం తెలిపిన విషయం తెలిసిందే. 169 టిఎంసి లు సాగునీటికి, 30 టిఎంసి లు హైదారాబాద్ తాగు నీటి అవసరాలు , 10 టిఎంసి లు దారి పొడుగునా ఉండే గ్రామాల తాగు నీటికి ,16 టిఎంసి లు పారిశ్రామిక అవసరాలు , 12 టిఎంసి లు ఆవిరి నష్టం కోసం వినియోగించే ప్రణాళికను కేంద్ర జల సంఘం ఆమోదం తెలిపింది. 41 సంవత్సరాల సమాచారంతో సిమ్యులేషన్ చేసినప్పుడు 32 సంవత్సరాలు నీటి వినియోగానికి నీరు అందు బాటులో ఉంటుందని తేలిందని సి డబ్ల్యూ సి గతంలోనే తన లేఖలో పేర్కొన్నది. 78 శాతం సక్సెస్ రేట్ ఉన్న ఈ సిమ్యులేషన్ స్టడీస్ పట్ల సిడబ్లుసి సంతృప్తిని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం విదితమే. కేంద్ర ప్రభుత్వ అనుమతుల ప్రక్రియకు మహా రాష్ట్రతో కుదిరిన ఒప్పందమే కీలకంగా చెప్పాలి. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం వేసిన అడుగులు పరిశీలిస్తే.... తెలంగాణ-మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మా ణానికి సంబంధించి చరిత్రాత్మక ఒప్పందం 2016 ఆగస్టులో కుదిరింది. ముంబైలోని స హ్యాద్రి అతిథి గృహంలో రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులు కె.చంద్రశేఖర్‌రావు, దేవేంద్ర ఫడ్న వీస్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మధ్య గతంలో కుదిరిన ప్రాజెక్టుల ఒప్పందాలు, భవిష్యత్తులో నిర్మించే ప్రాజెక్టుల పరిశీలనకు అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటుపై ఈ ఒప్పందం కుదిరింది. నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, మహా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి గిరీశ్ మహాజ న్, అక్కడి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి సతీష్ ఎం గవాయ్, తెలంగాణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఒప్పందంతో రెండు రా ష్ట్రాల మధ్య ప్రాజెక్టుల నిర్మాణంలో అంతర్రాష్ట్ర మండలి క్రియాశీల పాత్ర పోషిస్తుంది. గోదావరి నదీ జలాల వివాద ట్రిబ్యునల్-1979 (తదుపరి నివేదిక 1980) తీర్పులకు అనుగు ణంగా రెండు రాష్ట్రాల మధ్య అంతర్రాష్ట్ర ప్రాజె క్టుల నిర్మాణాన్నింటికీ ఈ బోర్డు పర్యవేక్షణ సంస్థగా పని చేస్తుంది. లెండి, ప్రాణహిత (తుమ్మిడిహెట్టి బ్యారేజీ), కాళేశ్వరం (మేడిగడ్డ బ్యారేజీ) ప్రాజెక్టులతోపాటు, పెన్‌గంగపై రాజాపేట బ్యారేజీ, ఛనాఖా-కొరటా బ్యారేజీ, పింపరాడ్ బ్యారేజీ, లోయర్ పెన్‌గంగ ప్రాజె క్టుల నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాలను బోర్డు పర్యవేక్షిస్తుంది. సందేహాలు, అనుమానాలు, సమస్యలను సామరస్యంగా పరి ష్కరిస్తుంది. తమ భూభాగంలో ముంపుని తగ్గించి 160 టీఎంసీల నీటిని తరలించుకున్నా తమకు అభ్యంతరం లేదని ఫడ్నవీస్ తెలిపడంతో, రాష్ట్ర ప్రభుత్వం ముంపు ప్రభావాన్ని తగ్గించి సీడబ్ల్యూసీ నిబంధనలకు అనుగుణం గా ప్రాజెక్టును రీ-డిజైన్ చేయాలని నిర్ణయిం చింది. గోదావరి నదిలో కాళేశ్వరం వద్ద నీరు పుష్కలంగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మిం చేలా ప్రాజెక్టును సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని నిపుణుల బృందం రూపకల్పన చేసింది. ఈ ప్రతిపాదనపై అధ్యయన నివేదికను ఇవ్వాలని వ్యాప్కో స్ సంస్థకు సర్వే బాధ్యతలను అప్ప గించింది. వ్యాప్కోస్ ఇచ్చిన సర్వే నివేదిక మేర కు ప్రభుత్వం ప్రాజెక్టును రీ-డిజైన్ చేసింది. పాత డిజైన్ ప్రకారం లిఫ్ట్ చేసిన నీటిని నిల్వ చేయడానికి అవసరమైన సామర్థ్యం మేరకు జలాశయాలను ప్రతిపాదించలేదు. కానీ సీడ బ్ల్యూసీ సూచనల మేరకు జలాశయాల సామ ర్థ్యాన్ని 11 టీఎంసీల నుంచి 141 టీఎంసీలకు పెంచారు. గోదావరి నదిపై మేడిగడ్డ ,అన్నారం , సుందిళ్ల వద్ద మూడు బ్యారేజీలను ప్రతిపాదించారు. రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా రీ-డిజైన్ చేశారు. సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి జలాశయానికి నీటిని తరలించి అక్కడి నుంచి పాత మార్గంలో మిడ్ మానేరు ,అనంతగిరి, రంగనాయకసాగర్, మ ల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ వరకు నీటిని తరలించాలని రీ-డిజైన్ చేశారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తును 148 మీటర్లకు తగ్గించి బ్యారేజీని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దీని ద్వారా ఆదిలా బాద్ జిల్లాలోని 2 లక్షల ఎకరాలకు సాగు నీరందించాలని ప్రతిపాదించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 13 జిల్లాల్లోని 18.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని నిర్ణయిం చింది. శ్రీరాంసాగర్ వరద కాలువ ,నిజాం సాగర్, సింగూరు ప్రాజెక్టుల కింద 18.8 లక్షల ఎకరాల ఆయకట్టును కూడా స్థిరీకరిం చాలని ప్రతిపాదించింది. ఇలా రీ-డిజైనింగ్‌లో భాగంగా కాళేశ్వరం ,ప్రాణహిత ప్రాజెక్టులను రూపొందించింది. ఇదే విషయాన్ని మహా రాష్ట్రకు తెలియజేసింది.

దీంతో ఆ రాష్ట్ర సీఎం అంగీకారం తెలిపారు. ఫలితంగా ఇరు రాష్ట్రాల సీఎంలు ఒక ఒప్పందం చేసుకుని ఆ ఒప్పం దంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం నేప థ్యంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఇస్తూ వచ్చిన వివరణలతో సీడబ్ల్యూసీ సంతృప్తి చెందింది. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు 03.11. 2017న అంతర్రాష్ట్ర అనుమతి ఇచ్చింది ఇంతకు మునుపే అంటే. 30.10.2017 తేదీనే హైడ్రాలజీ అనుమతి లభించింది. మేడిగడ్డ దగ్గర 75శాతం విశ్వసనీయతతో 284.30 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్టు సీడబ్ల్యూసీ నిర్ధారణ చేసింది. సాగు, తాగునీటి అవసరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు ప్రణాళిక తయారు చేసుకోవచ్చని కూడా సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది. 24.11.2017 న తుది అటవీ అనుమతి ,05.12.2017 న తుది పర్యావరణ అనుమతి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రి త్వశాఖ జారీ చేసింది.

# భావసారూప్యం లేని పార్టీలతో కాంగ్రెస్ అపవిత్ర కలయిక

సిద్ధాంతాలు మరిచి భావసారూప్యం లేని పార్టీలతో కాంగ్రెస్ అపవి త్ర కలయికలకు పాల్పడుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మన్ విమర్శించారు. మొన్నటికి మొన్న కర్ణాటకలో సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి మోదీ, బిజెపిపై ద్వేషంతో కాంగ్రెస్, టీఆర్ఎస్,టీడీపీలు చేతులు కలపడం దేనికి సంకేతాలని డాక్టర్ లక్ష్మన్ ప్రశ్నించారు.లోదళిత, గిరిజనులపైఅనేకదాడులు, దౌర్జ్య న్యాలు, అత్యాచారాలు, అకృత్యాలు జరుగు తున్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పళ్లెత్తు మాట అనని నేతలు కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కడం శోచన నీయమని డాక్టర్ లక్ష్మన్ అన్నారు. దళితుల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న కష్టాలపై ఒక్కరూ మాట్లాడకపోవడం దారుణమన్నారు. 1985 జులై 17న జరిగిన కారంచేడు ఊచ కోత, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జరిగిన చెండూరు దళితుల హత్యలు, జగన్నాధ్ మిశ్రా నేతృత్వంలోని ప్రభుత్వ హ యాంలో జరిగిన బీహార్ బాదాని ఊచకోతల గురించి కాంగ్రెస్ నేతలు మరిచినా.. ఈ దేశ ప్రజలు మరవరని డాక్టర్ లక్ష్మన్ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువస్తున్నదని, పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో డాక్టర్ లక్ష్మన్ మాట్లాడు తూ... కేసీఆర్, చంద్రబాబుల సూచనల మేరకే కర్ణాటకలో కాంగ్రెస్‌తో జట్టుకట్టామని కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి వెల్లడించారని, అలాగే సోనియా, రాహుల్ పాల్గొన్న సభలో టీడీపీ నేత చంద్రబాబు పాల్గొనడం ఆయా పార్టీల అధికార దాహానికి ప్రతీకగా నిలిచిందని డాక్టర్ లక్ష్మన్ విమర్శించారు.డెబ్బై ఏళ్ల స్వతంత్ర భారతంలో కాంగ్రెస్ 50 ఏళ్లు పాలించినప్పటికీ దళితులు ఇంకా వెనుకబడే ఉన్నారని, దీనికి కాంగ్రెస్ కారణం కాదా ? అని డాక్టర్ లక్ష్మన్ ప్రశ్నించారు. దళిత సంక్షేమ పథకాల నిధులు కాంగ్రెస్ నేతల సంక్షేమానికే దోహదపడ్డాయని, దళితుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం కాంగ్రెస్ ఏనాడూ చేయలేదని డాక్టర్ లక్ష్మన్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ దళితులను, గిరిజనులను కేవలం ఓటర్లుగానే గుర్తించింది తప్ప .. ఏనడూ వారికి సరైన న్యాయం చేయలే దన్నారు. అందువల్లనే నేటికీ అనేకమంది దళిత, గిరిజనులు ఇంకా దారిద్ర్య రేఖకు దిగు వనే ఉ న్నారన్నారు.ముఖ్యంగా దళిత, గిరిజ నులపై కాంగ్రెస్ హాయంలో జరిగినన్ని అత్యా చారాలు ఏనాడు జరగలేదని, యూపీఏ హ యాంలో ఉత్తరప్రదేశ్ లో అఖిలేష్ యాదవ్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో దళితు లపై జరిగిన అత్యాచారాలు, అకృత్యాలు వరంగల్ సభలో పాల్గొన్న నేతలకు గుర్తుకురాక పోవడం నిజంగా హేయనీయమని డాక్టర్ లక్ష్మన్ అన్నారు. అలాగే నాలుగేళ్లుగా ఈరాష్ట్రం లోదళిత, గిరిజనులపైఅనేకదాడులు, దౌర్జ్య న్యాలు,



అత్యాచారాలు, అకృత్యాలు జరుగు తున్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పళ్లెత్తు మాట అనని నేతలు కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కడం శోచన నీయమని డాక్టర్ లక్ష్మన్ అన్నారు. దళితుల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న కష్టాలపై ఒక్కరూ మాట్లాడకపోవడం దారుణమన్నారు. 1985 జులై 17న జరిగిన కారంచేడు ఊచ కోత, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జరిగిన చెండూరు దళితుల హత్యలు, జగన్నాధ్ మిశ్రా నేతృత్వంలోని ప్రభుత్వ హ యాంలో జరిగిన బీహార్ బాదాని ఊచకోతల గురించి కాంగ్రెస్ నేతలు మరిచినా.. ఈ దేశ ప్రజలు మరవరని డాక్టర్ లక్ష్మన్ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువస్తున్నదని, ఈ సమాచారం తెలుసుకున్న నేతలంతా తమ పోరాటాల వల్లనే ఈ ఆర్డినెన్స్ వస్తుందని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.దళిత, గిరిజనుల అభ్యున్నతికి బిజెపి అనేక అవకాశాలు కల్పించిందని, ము ఖ్యంగా బిజెపికి రెండుసార్లు రాష్ట్రపతిని ఎన్ను కునే అవకాశం వచ్చినప్పుడు మైనారిటీ వర్గా నికి చెందిన ఏపీజే అబ్దుల్‌కలాం, దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌కు రాష్ట్రపతిగా అవకాశం కల్పించారన్నారు. యూపీఏ 1, యూపీఏ -2 పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ దళితులైన మీరా కుమార్, సుశీల్ కుమార్ షిండే, వెంకటస్వామికి అవకాశం ఇవ్వకుండా, రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిభాపాటిల్, ప్రణబ్ ముఖర్జీని ఎన్నుకున్నారన్నారు. తెలుగుబిడ్డ దళితుడైన వెంకటస్వామిని ఎందుకు రాష్ట్రపతిని చేయలే దని డాక్టర్ లక్ష్మన్ కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. ముఖ్యంగా 79 మంది దళిత ఎంపీలు, 543 మంది దళిత ఎమ్మెల్యేలు బిజెపిలో ఉన్నారన్న అంశాన్ని కాంగ్రెస్ నేతలు మరిచిపోయారని డాక్టర్ లక్ష్మన్ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడం కోసం పంచ్‌తీర్ధ్ పేరిట మోదీ ప్రభుత్వం అంబేద్కర్ పుట్టిన స్థలమైన మౌ గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా, చదవిన లండన్ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా, దీక్షభూ మి అయిన నాగ్‌పూర్ ప్రాంతాన్ని అభివృ ద్ధి చేయడంతో పాటు చైత్యభూమి ముంబై, విద్యా భ్యాసం చేసిన ప్రాంతం, అలాగే మహాపరి నిర్వాన్ ప్రాంతమైన న్యూఢిల్లీలో మెమోరియల్ ఏర్పాటు చేశారని డాక్టర్ లక్ష్మన్ స్పష్టం చేశా రు.ఈ దేశంలో 496 యూనివర్సిటీల్లో వైస్-ఛాన్సలర్ పోస్టులుంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం ఆరుగురు ఎస్సీలు, ఆరుగురు ఎస్టీలకు మాత్రమే అవకాశం కల్పించిం దని, అదే బిజెపి హయాంలో అనేక మంది ఎస్సీ, ఎస్టీలను పలు యూనివర్సిటీలకు వైస్ - ఛాన్సలర్‌లుగా నియమించిన ఘనత మోదీ ప్రభుత్వానిదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో పో టీ చేసిన అంబేద్కర్ ను రెండుసార్లు ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దని, అలాగే పార్లమెంటు సెంట్రల్ హాలులో అంబేద్కర్ చిత్రపటాన్ని కూ డా కాంగ్రెస్ ఏర్పాటు చేయలేకపోయిందని డాక్టర్ లక్ష్మన్ దుయ్యబట్టారు.1980 లో జరిగిన దేశ సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి జనతా పార్టీ బాబూ జగ్జీవన్‌రామ్‌ని ప్రధానమంత్రి అభ్యర్థిగా చేయకుండా కాంగ్రెస్ కుట్రలు పన్ని ఓడించిందని, ఆ ఎన్నికల్లో దళితుడు బాబూ జగ్జీవన్ రామ్ ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అడ్డుకుందని డాక్టర్ లక్ష్మన్ పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ కూతురైన మీరాకుమార్ కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రశ్నించడం మానేసి బిజెపిని ప్రశ్నించడం ఎం తవరకు సబబు అని డాక్టర్ లక్ష్మన్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మల్లిఖార్జున్ ఖర్గేను కర్ణా టకలో ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేకపో యిందని డాక్టర్ లక్ష్మన్ ప్రశ్నించారు. 2017లో దళిత పారిశ్రామిక వేత్తల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ స్టాండప్ ఇండి యా కింద రూ. 500 కోట్లు కేటాయించారని, 2018-19లో ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి కోసం రూ. 95 వేల కోట్లను శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం కేటాయించిందని అలాగే మోదీ హయాంలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి 50 కంపె నీలు వెంచర్ క్యాపిటలిస్టులుగా ఉన్నాయని డాక్టర్ లక్ష్మన్ స్పష్టం చేశారు. స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా , ముద్రాయోజన ద్వారా ఎస్సీ,ఎస్టీ యువతకు కోటి రూపాయల వరకు రుణాలిచ్చి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఘనత మోదీ ప్రభుత్వానిదని డాక్టర్ లక్ష్మన్ వెల్లడించారు.





తొలి!పలుకు
First voice
తొలి పలుకు పత్రికకు రిపోర్టర్లు, ఫోటో జర్నలిస్టు కావలెను
సంప్రదించండి
8885629415 / 8712811991/8790207749
ఈమేల్: tholipalukunews@gmail.com


Printed, Published and Owned by D.KUMARA SWAMY, Printed at M/s SRI CHARAN OFFSET PRINTERS, D.No. 1-1-178/A Chikadapally, Hyderabad - 500 020.
Telangana State and published from Flat No. 402 & 403, Maheshwari Apartments, 4th Floor, Opp : Ganajpath Complex, Yosufguda, Hyderabad, Telangana State.
Editor : D.KUMARA SWAMY, RNI Reg.No. TELTEL/2017/74417 Cell : 9959912341, email : tholipalukunews@gmail.com.